


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 7 సెప్టెంబర్ 2025 16 పేజీలు






# నగరం నడి బొడ్డున డంపింగ్ యార్డ్ ?

- చెత్తాచెదారంతో నిండిపోయిన ఆర్టీసీ స్థలం
- భరించలేని దుర్వాసన, అనారోగ్యానికి గురవుతున్న ప్రజలు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు, ఆర్టీసీ యాజమాన్యం
- స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని స్థానికుల డిమాండ్

సూర్య, రాజన్న సిరిసిల్ల.

సిరిసిల్ల పట్టణం నడిబొడ్డున ఉన్న ఆర్టీసీ ఖాళీ స్థలం డంపింగ్ యార్డ్‌గా మారింది. పట్టణంలో ఎక్కడ నిర్మాణాలు కూల్చివేసినా, చెత్త పేరుకుపోయినా ట్రాక్టర్లలో తీసుకొచ్చి సిరిసిల్ల కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న ఈ ఖాళీ స్థలంలో పడవేయడంతో ఈ ప్రాంతం అనధికార డంపింగ్ యార్డ్‌గా మారిపోయింది. ఒకప్పుడు స్వచ్ఛతలో జాతీయస్థాయి అవార్డు అందుకున్న సిరిసిల్ల పట్టణంలో ఇప్పుడు నడి బొడ్డున చెత్త కుప్ప దర్శనమిస్తోంది. పట్టణంలోని అతి ముఖ్యమైన కొత్త బస్టాండ్ ఎదురుగా తీవ్ర దుర్వాసన పేరుకుపోయిన చెత్తా, చెదారం సిరిసిల్ల పట్టణానికి వస్తున్న వారికి స్వాగతం పలుకుతుంది. 2లో

హుజురాబాద్ మండలంలో
# మహిళా ఓటర్లదే పై చేయి

## - మండలం మొత్తం ఓటర్లు 35,943







సూర్య, హుజురాబాద్

స్థానిక సంస్థలకు త్వరలో ఎన్నికలు నిర్వహించే పనిలో ఎన్నికల సంఘం ఉన్న నేపథ్యంలో హుజురాబాద్ మండలంలో మహిళ ఓటర్లదే పై చేయిగా నిలిచింది. హుజురాబాద్ మండలంలో మొత్తం ఓటర్ల సంఖ్య 35,943 కాగా అందులో మహిళల ఓటర్ల సంఖ్య 18,686, పురుషుల ఓటర్ల సంఖ్య 17,257 గా నమోదయ్యారు. హుజురాబాద్ మండలంలో ఒక జడ్పిటిసి స్థానంతో పాటు, 12 ఎంపిటిసి స్థానాలు ఉన్నాయి. మండలంలో గతంలో 19 గ్రామ పంచాయతీలు ఉండగా ఇటీవల ఏర్పడ్డ అంబేద్కర్ నగర్ గ్రామంతో కలిపి మొత్తం గ్రామాల సంఖ్య 20కి పెరిగింది. గ్రామాల వారిగా ఓటర్ల సంఖ్యను పరిశీలిస్తే అంబేద్కర్ నగర్ లో 8 వార్డులు ఉండగా ఓటర్ల సంఖ్య 705, బొత్తలపల్లి లో 8 వార్డులకు 448 ఓటర్లు, చెల్పూర్ లో 14 వార్డులకు గాను 4543 ఓటర్లు, చిన్న పాపయ్యపల్లి లో 8 వార్డులకు గాను 670 ఓటర్లు, ధర్మరాజుపల్లి గ్రామంలో 10 వార్డులకు గాను 1543 ఓటర్లు, జూపాక గ్రామంలో 10 వార్డులకు గాను 1500 ఓటర్లు, కందుగుల గ్రామంలో 10 వార్డులకు గాను 2357 ఓటర్లు, (మిగతా 2లో)

సింగరేణి "బలరామ్" ని ఆలోచన...
# మల్టీ సూపర్ స్పెషల్ ఆసుపత్రికి బాటలు

సూర్య, సెంటినరీకాలనీ

- ప్రతి ఏటా రూ.400 కోట్ల ఖర్చు... రూ.150 కోట్లు ఆదా చేయవచ్చు
- ఇక రిఫరల్ ఆసుపత్రిలకు చెక్
- ఎలాంటి పైరవీలకు తావు లేకుండా ధైర్యంగా ఉండవచ్చనే భరోసా
- 136 ఏళ్ల చరిత్రలో ఇది సువర్ణ అక్షరాలతో లికించవచ్చు 2లో



ఉపాధ్యాయులు
# నిరంతరం నేర్చుకోవాలి

## - కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య, కరీంనగర్



# నగరం నడి బొడ్డున డంపింగ్ యార్డ్?

**సూర్య రాజన్న సిరిసిల్ల.**
గత మున్సిపల్ పాలకవర్గ హయాంలో ఈ ఖాళీ స్థలాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేసి పరిశుభ్రంగా ఉంచేవారు. అయితే ప్రస్తుతం మునిసిపల్ పాలకవర్గం లేకపోవడంతో ఆర్టీసీ బస్సు డిపో కొత్త బస్టాండ్ మధ్య ఉన్న ఖాళీ స్థలం చెత్త పారవేసేవారికి వరంలా తయారైంది. సిరిసిల్లలో ఏ ప్రాంతంలో చెత్త పేరుకుపోయినా, జంతువులు చనిపోయినా తీసుకొచ్చి కొత్త బస్టాండ్ ప్రాంతంలో పడవేసి పోవడంతో ఈ ప్రాంతమంతా తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది.మరోవైపు చెత్త పేరుకుపోవడంతో పశువులు,కుక్కలకు నిలయంగా ఈ స్థలం మారిపోయింది. మున్సిపల్ అధికారులు గాని ఆర్టీసీ అధికారులు గాని పట్టించుకోకపోవడంతో చెత్త పేరుకుపోయి పిచ్చి చెట్లు పెరిగి స్థానికులకు తీవ్ర ఇబ్బందికరంగా తయారైంది. వర్షాకాలం కావడంతో దోమలు పెరిగిపోయి ఇక్కడి ప్రాంతవాసులు అనారోగ్యానికి గురవుతున్నారు. చెత్త రహిత నగరంగా ప్రకటించుకున్న సిరిసిల్ల పట్టణం నడిబొడ్డున డంపింగ్ యార్డ్ తయారైన మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం విస్మయానికి గురిచేస్తోంది.

**- మురికి కాలువగా మారిన సిసి రోడ్డు**

ఆర్టీసీ ఖాళీ స్థలంలో చెత్త వేస్తూ పోవడంతో ఈ ప్రాంతం గుట్టలా పేరుకుపోయి బస్సు డిపో నుండి బస్టాండ్ కు వెళ్లేందుకు వేసిన సీసీ రోడ్డు మురికి కాలువలా తయారైంది.అటు ఇటు ఉన్న భూమి సిసి రోడ్డు కంటే ఎత్తుగా తయారవడంతో వర్షపు నీరు పోయే దారి లేక సిసి రోడ్డు మొత్తం మురికి కాలువగా మారిపోయింది. దీంతో వర్షం పడితే రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**- అధికారులు స్పందించి చెత్త వేయకుండా నిరోధించాలి**

మున్సిపల్ అధికారులు,ఆర్టీసీ యాజమాన్యం నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా మారిన ఈ ఖాళీ స్థలంపై ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ ఒకసారి కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించాలని, చెత్త పేరుకుపోయినా పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

**బస్ డిపో ఖాళీ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మూశం రమేష్**

సిరిసిల్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుని ఇతర ప్రజా అవసరాలకు వినియోగించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూశం రమేష్ డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న స్థలం చెత్తా,చెదారం చచ్చిన జంతువుల కళేబ రాలతో నిండిపోయిందని,పెద్ద ఎత్తున దుర్వా సన వెద జల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దుర్వాసనతో ప్రజలు బస్టాండ్లో నిలబడలేని పరిస్థితి నెలకొంది అన్నారు. అపరిశుభ్రత వల్ల దోమలు, ఈగలు పెద్ద ఎత్తున తయారై చుట్టుపక్కల నివసించే ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. బస్టాండ్ ఖాలి స్థలంలో చెత్తాచెదారం వేస్తుంటే బస్ డిపో మేనేజర్ చర్యలు తీసుకోకపోగా, ఆయనకు సంబంధం లేదన్నట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఒకపక్క ప్రజలు విష జ్వరాలతో బాధపడుతుంటే పట్టణ నడిబొడ్డున ఇంత అపరిశుభ్రంగా, దారుణంగా ఉంటే ప్రజల ఆరోగ్యాల పరిస్థితి ఎలా బాగుపడుతుందని ప్రశ్నించారు.వెంటనే ప్రభుత్వ అధికారులు బస్ డిపో ఖాళీ స్థలాన్ని స్వాధీనం చేసుకుని ఇతర ప్రజా అవసరాలకు ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు.



## సింగరేణి "బలరామ్" ని ఆలోచన...

# మల్టీ సూపర్ స్పెషల్ ఆసుపత్రికి బాటలు

**సూర్య, సెంటినరీకాలనీ**
సింగరేణి సంస్థలో మన తెలంగాణ బిడ్డ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్(సిఅండ్ఎండి)గా నూనావత్ బలరాం నాయక్ ఉండడం గర్వకారణం. దానికి తగ్గట్టుగానే ఆయన ఆలోచన విధానమే సింగరేణి కార్మికులు, అధికారులు, రిటైర్డ్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల "ఆరోగ్యం" పై ప్రత్యేక దృష్టి సారించారని చెప్పవచ్చు. తనదైన శైలిలో ఇటు ప్రభుత్వం, అటు కార్మిక సంఘాలు, ఇతరుల సలహాల మేరకు ఆయన దృఢ సంకల్పంతో ఉద్యోగుల కొరకు హైదరాబాద్ లో ఒక "సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్" ఏర్పాటు చేయాలనీ నిర్ణయించారు.

**సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆలోచన ఎందుకు వచ్చింది...?**

హైదరాబాద్ లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుకు సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్ ఆధ్వర్యంలో నోటిఫికేషన్ జారీ చేశారు. సింగరేణి సంస్థలో 29 అండర్ గ్రౌండ్ లు, 19 ఓపెన్ కాస్టులు ఉన్నాయి. 136 ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ నేడు 70 మిలియన్ టన్నుల బొగ్గు తీసే స్థాయికి ఎదిగింది. దీనితో పాటు ఒరిస్సాలోని నైనీ ప్రాజెక్ట్, సోలార్ ఎనర్జీ, థర్మల్, బంగారం, రాగి నిక్షేపాలు, లిథినియం అన్వేషణ తో పాటు ఇతర రంగాలలో దేశ, ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. ప్రతి సంవత్సరం సుమారు రూ.40 వేల కోట్ల టర్నోవర్ చేస్తూ, సుమారు రూ.4700 కోట్ల లాభాలు గడిస్తూ, ఇందులో సుమారు 33 శాతం కార్మికులకు లాభాల వాటా రూ.796 కోట్లు పంచుతూ ముందుకు సాగుతుంది. సింగరేణి లో సుమారు 42 వేల మంది ఎన్ సి డబ్ల్యుఏ కార్మికులు, 2500 అధికారులు, 50 వేల మంది రిటైర్డ్ కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు సుమారు 34 వేల మంది వైద్యం పొందుతున్నారు. వీరి వైద్య సహకారాల కొరకు కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రితో పాటు గోదావరిఖని, బెల్లంపల్లి, రామక్రిష్ణపూర్(శ్రీరాంపూర్),మందమర్రి, భూపాల పల్లి, ఇల్లందు, మణుగూరు లో ఏరియా ఆసుప త్రిలలో 821 పడకలు ఉన్నాయి. 22 డిస్పెన్స రీలు ఉండగా, 50 అంబులెన్సు లు, 10 సంజీవిని వ్యాన్ లు, ఆరు మార్చురీ వ్యాన్ లు ఉన్నాయి. ఉద్యోగులకు ఇక్కడ చికిత్స ఇవ్వడంతో పాటు, దీర్ఘకాలిక జబ్బులు, పెద్ద జబ్బులకు హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ లాంటి ప్రధాన నగరాలలో సుమారు 75 సూపర్ స్పెషలిటీ, స్పెషలిటీ, ఇతర ఆసుపత్రులకు ఉద్యోగులను రిఫెరల్ చేస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ ఆసుపత్రులకు వెళ్ళినప్పుడు ఉద్యోగులు ఎన్నో ఇబ్బందులు ఎదురుకొంటున్నారనే ఆరోపణలు వెలువడ్డాయి. దీంతో మనమే హైదరాబాద్ లో ఎందుకు సూపర్ స్పెషాలిటీ నిర్మించవద్దనే ఆలోచనే.... మన సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్ నిర్ణయం అని చెప్పవచ్చు.

**- ప్రతి ఏటా రూ.400 కోట్ల వ్యయం:-**

ప్రకృతికి విరుద్ధంగా పనిచేసే సింగరేణి ఉద్యోగులకు "వైద్యం" అనేది ఒక వరంగా చెప్పవచ్చు. ఆర్థో, ఈఎంటి, గైనకాలజిస్ట్, కిడ్నీ, గుండె, న్యూరో, కంటి, ఊపిరితిత్తులు, లివర్, క్యాన్సర్ తో పాటు అన్ని రకాల జబ్బులకు యాజమాన్యం ముందుండి చికిత్స చేయించుతుంది. దీనికి గాను ప్రతి ఏటా రూ.400 కోట్ల వరకు ఖర్చు చేస్తుంది. దీనిలో సుమారు రూ.100 కోట్ల వరకు ప్రైవేట్ ఆసుపత్రులకు చెల్లిస్తున్నారు. ఇప్పటికే సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్ సింగరేణి ఆస్పత్రుల దుస్థితి పై సమీక్ష చేశారు. సింగరేణి కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందించడం కోసం ఖర్చుకు వెనుకాడకుండా అన్ని రకాల వైద్య పరీక్షల యంత్రాలు, ఔషధాలు సమకూర్చడానికి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని ఇప్పటికే పలుమార్లు చెప్పానని, అయినప్పటికీ కొన్ని ఏరియా ఆసుపత్రుల నుండి ప్రతిపాదనలు పంపడంలో ఎందుకు శ్రద్ధ వహించడం లేదని సింగరేణి వైద్య శాఖ పై చైర్మన్ మరియు ఎండీ నేనావత్ బలరాం నాయక్ ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం విదితమే. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని లాభనష్టాలను చెరవేసుకొని మనమే ఆసుపత్రి ఏర్పాటు చేస్తే తగిన వైద్యం అందించడం తో పాటు, మధ్యవర్తుల వ్యవహారం జోక్యం లేకుండా, నేరుగా ఉద్యోగులందరికీ "వైద్య సేవ" అందించవచ్చునే దృక్పథం తో పాటు ఒక "భరోసా" కల్పించవచ్చు అనే ఆలోచనే ఈ "సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్" అని చెప్పవచ్చు. దీనితో మన సంస్థకు రూ.150 కోట్లు ఆదా చేయవచ్చు.

**- 200 పడకల ఆసుపత్రి లీజ్ లేదా సేల్ కు టెండర్లు :-**

హైదరాబాద్ లో సుమారు 150-200 పడకల సామర్థ్యం గల ఆసుపత్రి లీజ్(అద్దె) లేదా సేల్(కొనుగోలు) కు సింగరేణి యాజమాన్యం టెండర్లు పిలిచింది. ఈ నెల 12వ తేదీ లోగా టెండర్లు వేయవచ్చు. ఆసుపత్రి ఏరియా, వివరాలు, బిల్డింగ్ ప్లాన్, భూమి వివరాలు, బిల్డింగ్ లే అవుట్, ఆసుపత్రి పరికరాలు, మ్యాన్ పవర్, ఇతర వివరాలు అందించాలని కోరారు. హైదరాబాద్ నడిబొడ్డున ఈ బిల్డింగ్ ఉండాలని కోరారు.

## హుజురాబాద్ మండలంలో మహిళా ఓటర్లదే పై చేయి

(మొదటి పేజీ తరువాయి)

కనుకులగిద్దె గ్రామంలో 10 వార్డులకు గాను 1748 ఓటర్లు, కాట్రపల్లి గ్రామంలో 10 వార్డులకు గాను 1585 ఓటర్లు, పెద్ద పాపయ్య పల్లి గ్రామంలో 12 వార్డులకు గాను 2875 ఓటర్లు, మందాడిపల్లి గ్రామంలో 8 వార్డులకు గాను 541 ఓటర్లు, పోతిరెడ్డి పేట గ్రామంలో 10 వార్డులకు గాను 2321 ఓటర్లు, రాజపల్లి గ్రామంలో 8 వార్డులకు గాను 962 ఓటర్లు, రాంపూర్ గ్రామంలో 12 వార్డులకు గాను 2753 ఓటర్లు, రంగాపూర్ గ్రామంలో 10 వార్డులకు గాను 1584 ఓటర్లు, శాలపల్లి గ్రామంలో 10 వార్డులకు గాను 1748 ఓటర్లు, సింగాపూర్ గ్రామంలో 10 వార్డులకు గాను 2222 ఓటర్లు, సిర్సపల్లి గ్రామంలో 10 వార్డులకు గాను 2702 ఓటర్లు, తుమ్మనపల్లి గ్రామంలో 10 వార్డులకు గాను 2047 ఓటర్లు, వెంకట్రావుపల్లి గ్రామంలో 8 వార్డులకు గాను 1089 ఓటర్లు నమోదయ్యాయి. ఈ ఓటర్ల జాబితాలో ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే అధికారులకు సూచించాలని ఎన్నికల సంఘం కోరుతుంది. చిన్న చిన్న మార్పులతో మారితే కొంతమేర మార్పు వస్తుంది.

ఉపాధ్యాయులు నిరంతరం నేర్చుకోవాలి



## వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్**



నేటి బాలలను రేపటి భావి పౌరులుగా ఉన్నతంగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులు నిరంతరం నేర్చుకుంటూ ముందుకు సాగాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రం సమీపంలో కొత్తపల్లి స్వాగత్ ఫంక్షన్ హాలులో తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, నైతిక విలువలు బోధించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి.. వారిలో ఆత్మవిశ్వాసం నింపి చదువుకునేలా చూడాలన్నారు. గంజాయి, మత్తు పదార్థాలకు బానిస కాకుండా విద్యార్థుల ప్రవర్తనను నిరంతరం గమనిం చాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలల టీచర్లు విద్యార్థులతో ప్రేమపూర్వకంగా మెలగాలన్నారు. మమ్మల్ని సంప్రదిస్తే ప్రభుత్వం తరఫున ప్రైవేటు పాఠశాలల టీచర్లకు శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్ (ఎస్ హెచ్వీ ఆర్) లో అన్ని పాఠశాలలు పాల్గొనాలని సూచించారు.డీఇఓ చైతన్య జైనీ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం పలువురు ఉపాధ్యాయులకు ప్రశంస పత్రం అందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

**సూర్య మల్లాపూర్**



మండలంలోని గుండంపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు జక్కుల మధుబాబు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కాగ గ్రామస్థులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. గ్రామంలోనే మొదటి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించిన మధుబాబు ఉత్తమ సేవలందించి ఉత్తమ ఉపాధ్యాయుడి ప్రశంసా పత్రం అందుకోవడం గర్వకారణమని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పలత నర్సయ్య, లక్ష్మారెడ్డి, దేవయ్య, నర్సయ్య, కిరణ్, మల్లేష్, రాజేష్, గంగాధర్, సాగర్, అశోక్, రంజిత్, తిరుపతి, రాజారెడ్డి, మారుతి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.






# గణపతి బొప్పా మోరియా... వచ్చే ఏడు మళ్లీరా...

**- సిరిసిల్ల పట్టణంలో ప్రశాంతంగా కొనసాగుతున్న వినాయక నిమజ్జనాలు**

**- ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ - ఆకట్టుకున్న చిన్నారుల కళా ప్రదర్శనలు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

గణపతి బొప్పా మోరియా, వచ్చే ఏడు మళ్లీ రా. అంటూ నవరాత్రులు పూజలు అందుకున్న విఘ్న వినాయకుని భక్తిశ్రద్ధలతో భక్తులు నిమజ్జనానికి తరలించారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా కొనసాగాయి. మేలతాళాలతో డబ్బు చప్పుళ్ల డీజే పాటల మధ్య ఆనందోత్సాహాలతో చిన్న పెద్ద కలిసి అత్యంత ఘనంగా వినాయక నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. నిమజ్జనం కోసం మున్సిపల్ ఆధ్వర్యంలో మానేరు నది తీరంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భారీ వినాయకులను నిమజ్జనం చేసేందుకు రెండు అతి భారీ క్రేన్లను ఏర్పాటు చేశారు. మరోవైపు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నది తీరంలో బారికేడ్లను ఏర్పాటు చేసి బందోబస్తు కల్పించారు.







**- నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ**

వినాయక నిమజ్జనం ఏర్పాట్లను జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే పర్యవేక్షించారు. నిమజ్జనాలు సజావుగా కొనసాగేందుకు 400 మంది పోలీసు సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేశారు. సకాలంలో నిమజ్జనాలు పూర్తయ్యేలా సిరిసిల్ల పట్టణంలోని ప్రతి వీధిలో పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేసి గణనాథులు సకాలంలో నిమజ్జనానికి తరలిలా పర్యవేక్షించారు. నిమజ్జనాలు సజావుగా పూర్తయ్యేలా మండపాల నిర్వహకులు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

**- ఆకట్టుకున్న చిన్నారుల కళ ప్రదర్శన**

వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకుని సిరిసిల్ల పట్టణ గాంధీ చౌక్ వద్ద హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వేదిక ఏర్పాటు చేశారు. నిమజ్జనానికి తరలి వెళ్తున్న గణనాధులను పూలమాలలతో స్వాగతం పలికి నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మహేష్ బీ.గీతే, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్‌తో పాటు హిందూ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన పలు సంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను అలరించాయి.

**- ప్రతిష్టించిన చోటనే మట్టి వినాయకుడి నిమజ్జనం**

సిరిసిల్ల పట్టణంలోని లేబర్ అడ్డా వద్ద రాంబగీచా మండపం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ మట్టి వినాయకుడిని ప్రతిష్టించిన చోటనే నీటి పంపులతో నిమజ్జనం చేశారు. పర్యావరణహితంగా వినాయకుడిని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో పట్టణంలోని లేబర్ అడ్డ వద్ద భారీ మట్టి వినాయకుడిని ఏర్పాటు చేశారు. సిరిసిల్ల పట్టణంలో ప్రతి సంవత్సరం అత్యంత ప్రతిష్టాత్మకంగా వినాయక నవరాత్రులు నిర్వహించే రామ్ భగిచా మండపం ఆధ్వర్యంలో ఈసారి వినూత్నంగా ప్రతిష్టించిన చోటనే వినాయక నిమజ్జనాన్ని పూర్తి చేశారు.

# నిబద్ధతతో పని చేస్తేనే వ్యవస్థ మనుగడ సాధ్యం



**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- గ్రామ పాలన అధికారులకు నియామక పత్రాలు పంపిణీ చేసిన కలెక్టర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

నిబద్ధతతో పనిచేస్తేనే వ్యవస్థ మనుగడ సాధ్యం అవుతుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గ్రామ పాలన అధికారులకు నియామక పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, రెవెన్యూ శాఖ ప్రభుత్వంలో చాలా కీలకమని, ప్రభుత్వ భూముల సంరక్షణ, ప్రైవేటు పట్టా భూముల రికార్డుల నిర్వహణ, ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్ల జారీ వంటి అనేక కీలక బాధ్యతలు మన వద్ద ఉంటాయని తెలిపారు. జిల్లాలో గ్రామ పంచాయతీలకు గ్రామ పాలన అధికారులను ప్రభుత్వం నియమించిందని, వీరు క్షేత్రస్థాయిలో ప్రజలకు నిబంధనల ప్రకారం మెరుగైన సేవలు అందించాలని, ఎక్కడా అవకతవకలకు పాల్పడటానికి వీలు లేదని స్పష్టం చేశారు. సిటిజన్ చార్ట్ ప్రకారం ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చూడాలని అన్నారు. క్షేత్రస్థాయిలో అదనపు కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దార్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, గ్రామ పాలన అధికారుల పనితీరు నిరంతరం పర్యవేక్షిస్తామని వివరించారు. 3 సంవత్సరాల తర్వాత రెవెన్యూ శాఖకు గ్రామ పాలన అధికారుల రూపంలో విఆర్ఓ, విఆర్ఏ, జూనియర్ అసిస్టెంట్లు తిరిగి మాతృ శాఖ (రెవెన్యూ) రావడం జరుగుతుందని అన్నారు. నేడు నియామక పత్రాలు పొందుతున్న అభ్యర్థులు వెంటనే విధులలో చేరాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏఓ రామ్ రెడ్డి, జీ.పి.ఓ.లు తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయంలో ఐఏఎస్ కాత్యాయని దేవి ప్రత్యేక పూజలు

**సూర్య,వేములవాడ:6**





వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పవర్టీ (సెర్ప్) అడిషనల్ సీఈవో కాత్యాయని దేవి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మండపంలో వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు. అనంతరం స్వామివారి ప్రసాదాన్ని కాత్యాయని దేవికి అందించారు. వారి వెంట పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ, నూగూరి నరేందర్, ప్రోటోకాల్ జూనియర్ అసిస్టెంట్ సింహాచార్యులు మరియు ఆలయ సిబ్బంది ఉన్నారు.

# కొనసాగుతున్న ఎత్తిపోత

**- నిండు కుండలా అన్నపూర్ణ**

**సూర్య. ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామ సమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్ లోకి 3 పంపుల ద్వారా నీటిని ఎత్తిపోత కొనగుతుంది. 3.5 టిఎంసిల సామర్థ్యంగల రిజర్వాయర్ లో 3.07 టిఎంసి జలం చేరుకోవడంతో నిండుకుండలా తలపిస్తుంది. మిడ్ మానేరు నుండీ 9600 క్యూసెక్కుల నీరును ఎత్తిపోయగా, 11 వ ఫ్యాకేజి లోని రంగనాయక రిజర్వాయర్ కు 6600ల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

# నీట్‌లో ఉత్తమ ర్యాంకర్‌కు ఘన సన్మానం

**సూర్య గంభీరావుపేట**



ఆల్ ఇండియా నీట్ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంక్ 96487, స్టేట్ ర్యాంక్ 1456 సాధించి ఉత్తమ ప్రతిభ కనబరచిన మండల కేంద్రానికి చెందిన అరిగే అవినాష్‌కు ఆక్స్ఫర్డ్ పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సంతోష్ రెడ్డి మాట్లాడుతూ అవినాష్ ఒకటవ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రథమ స్థానంలోనే నిలుస్తూ విద్యార్థులకు మార్గదర్శిగా నిలిచాడన్నారు. అవినాష్ తమ పాఠశాల విద్యార్థి కావడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పద్మజ, కరస్పాండెంట్ సంతోష్ రెడ్డి, ఉపాధ్యాయులు చేపూరి కిషన్, చాత్రబోయిన దేవరాజ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆవేశానికి లోనై యువకుడు ఆత్మహత్య

**సూర్య బోయినపల్లి**



పోతు అరవింద్ తండ్రి కాశినాథ్ 21 సం.రాలు యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. బోయినపల్లి ఎస్సై రమాకాంత్ తెలిపిన వివరాల ప్రకారం వెంకటరావుపల్లి గ్రామానికి చెందిన పోతు అరవింద్ హైదరాబాద్‌లోని రాపిడ్ సంస్థలో డెలివరీ బాయ్ పని చేసుకుంటునాడు. శుక్రవారం వినాయక నిమజ్జనానికి. వెంకట్రావుపల్లి వచ్చి మిత్రులతో వినాయక నిమర్జనంలో డాన్స్ చేసి శనివారం ఉదయం 6 గం. సమయంలో ఇంటికి వచ్చి ఆవేశంతో కత్తెరతో పొడుచుకొనుటకు ప్రయత్నించాడు. తల్లి ఆపి ఇలా చేయవద్దు అని చెప్పి, తల్లి ఇంటి పని చూసుకుంటుండగా అరవింద గది లోనికి వెళ్లి, తలుపులు వేసుకొన్నాడు. అతని తల్లి తలుపులు తీయమని తలుపులను కోట్టి నా తలుపులు తీయలేదు, అతని తల్లి పెద్ద కుమారుడీకి ఫోన్ చేసీ చెప్పగా, పెద్దకుమారుడు వచ్చి తలుపులు లేపి తీసి చూడగ అరవింద కుర్చీ సహాయంతో చీరతో ఫ్యాన్‌కి ఊరి వేసుకొని కనిపించడు వెంటనే ఊరి వేసుకొన చీరముడి విప్పి, కరీంనగర్ తీసుక వెళ్ళి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించగా డాక్టర్ చూసి చనిపోయాడని చెప్పగా మృతుడి తల్లి దరఖాస్తు మేరకు కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, ఎస్.ఐ. రమకాంత్ తెలిపారు.

# ఈవో రమాదేవికి రాజన్న ఆలయ ఉద్యోగుల యూనియన్ సన్మానం

**సూర్య వేములవాడ**



వేములవాడ రాజన్న ఆలయంలో నూతన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో) రమాదేవి తమ బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా ఆలయ ఉద్యోగులు ఆమెను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఆలయ సిబ్బంది అందరూ పాల్గొని, నూతన ఈవోకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎల్లారెడ్డిపేట మరిమడ్ల రహదారిపై బస్ బైక్ డి

**- వీర్నపల్లి చెందిన యువకుడికి తీవ్ర గాయాలు**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం ఎల్లారెడ్డిపేట మరిమడ్ల రహదారిలో కంచర్ల గ్రామ సమీపంలో ఆర్ టి సి బస్ బైక్ డి కొన్నాయి. ఈ ప్రమాదంలో వీర్నపల్లి మండల కేంద్రానికి చెందిన భూత వినోద్ తీవ్రంగా గాయపడ్డాడు. ఎల్లారెడ్డిపేట నుండి వీర్ణపల్లికి వెళుతున్న ఆర్టీసీ బస్ వీర్నపల్లి నుండి ఎల్లారెడ్డిపేటకు వెళ్తున్న బూత వినోద్ అనే యువకుడి బైక్ ఎదురెదురుగా డీ కొన్న సంఘటనలో భూత వినోద్ తీవ్రంగా గాయపడ్డగా క్షతగాత్రుడిని వెంటనే ఎల్లారెడ్డిపేటలోని అశ్విని ఆసుపత్రికి తరలించారు. వినోద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా పలువురు. ఆర్టీసీ బస్సు ప్రయాణికులను రోడ్డు మీద దించేసి పోలీస్ స్టేషన్ ముందు బస్సులో నిలిపివేశారు. ఎల్లారెడ్డిపేట వీర్నపల్లి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు పరామర్శించారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
ఆదివారం 7 సెప్టెంబర్ 2025



### మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా

# మంజూరైన భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

**- ఇందిరమ్మ ఇండ్ల మంజూరైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలి**

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండలం దమ్మాయ్య పేట గ్రామంలో పంచాయతీ భవన నిర్మాణ పనులను, అంగన్వాడి స్కూల్ భవన నిర్మాణం కొరకు ఏర్పాటు చేసిన భూ స్థలంలో నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలి. జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు ఈ సందర్భంగా శనివారం జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు అలాగే దమ్మాయ్యపేట్ గ్రామంలో (ఈ జీ ఎస్) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన పనులను నాణ్యతగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మండలంలోని దమ్మాయిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు కావలసిన మెటీరియల్ ఇసుక, కంకర, ఇటుక, సిమెంటు స్టీల్స్ కావలసిన వాటిని సరైన ధరలకు ఇప్పించాలని, అలాగే గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు స్టార్ట్ చేయని వారు ఉంటే వెంటనే స్టార్ట్ చేయించాలి. అధికారులకు ఆదేశిచారు. దేశాయిపేట గ్రామంలో అంగన్వాడి స్కూల్ పిల్లలు జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చిన చిన్నారులు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంజనీరింగ్ పంచాయతీ అధికారి లక్ష్మణరావు, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,ఎంపీడీవో స్వరూప, తహసిల్దార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## దాడి కేసులో నిందితుల రిమాండ్

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ మండల కేంద్రానికి చెందిన సూరరాజు శివరాత్రి రాజకుమార్ శివరాత్రి శేఖర్‌లు పాత కక్షలను మనసులో పెట్టుకొని పోతారం గ్రామానికి చెందిన మామిడిపల్లి హరీష్ ను కత్తితో పొడిచి, సాయి కృష్ణ స్వామిలను శుక్రవారం రాత్రి గాయపరచగా నిందితులను శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సారంగాపూర్ ఎస్సై పాకాల గీత తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన ఉపేక్షించేది లేదని అటువంటి వారిపై చట్టారీత్యా చర్యలు తీసుకోబడనని ఈ సందర్భంగా ఎస్సై గీతా పేర్కొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**సూర్య మల్యాల**



మండల కేంద్రానికి చెందిన భోగ సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఈ విషయం తెలుసుకున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శనివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు వారి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ పోతరాజు శ్రీనివాస్, మిట్టపల్లి దశరథం, దొంతర వేణి శేఖర్, నాగుల జగదీశ్వర్, రాకేష్ తదితరులు ఉన్నారు

## భూభారతి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

**సూర్య సారంగాపూర్**



భూభారతి కార్యక్రమంలో పెట్టుకున్న దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహల్దార్ కార్యాలయంతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు, సాదా బాయి నామ దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి రికార్డ్స్ ,స్టాక్ రిజిస్టర్, ఫార్మసీ,లాబ్ ను పరిశీలించారు. అనంతరం కస్తూర్బా గాంధీ గురుకులంలో మధ్యాహ్న భోజనం విద్యార్థులతో కలిసి చేశారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం సారంగాపూర్ మండలంలోని నాయక గూడెంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి పనుల్లో వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వహీదుద్దీన్, ఎంపీడీవో చౌడారపు గంగాధర్, వైద్యాధికారి డాక్టర్ రాధారెడ్డి, కస్తూరిబా స్పెషల్ ఆఫీసర్ వీణ, సిహెచ్ఓ కుద్దుస్,నర్సింగ్ ఆఫీసర్ దామోదర్ ఉన్నారు.

## ఓటర్ల జాబితా ప్రదర్శన

**సూర్య బీర్పూర్**



రెండవ సాదారణ ఎంపిటీసీ, జెడ్పిటీసీ ఎన్నికల ఓటర్ల జాబితా పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ పబ్లికేషన్ ను మండల పరిషత్ కార్యాలయం గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో శనివారమ్ ప్రదర్శించడం జరిగినది. వీటి పై ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో ఈ నెల 8 వరకు తెలియచేయవచును. ఫైనల్ పబ్లికేషన్ ఈ నెల 10 వ తేదీన విడుదల చేయడం జరుగుతుంది.

## ప్రమాదకరంగా మారిన పంచాయితీ రాజ్ రోడ్డు

**సూర్య మేడిపల్లి / భీమారం**



భీమారం, వెంకట్రావుపేట్, కాచారం గ్రామాల నుండి జగిత్యాల జిల్లా కేంద్రానికి వెళ్లే పంచాయతీరాజ్ రోడ్డుపై అనేకమైన గుంతలు ఏర్పడి వాహనదారులకు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని శనివారం రోజు అంబేద్కర్ సంఘం జగిత్యాల జిల్లా కన్వీనర్ బంగారు దీపక్ అన్నారు. వర్షాకాలం కావడంతో రోడ్డుపై ఏర్పడిన గుంతలలో వాన నీరు చేరి వాహనదారులు గుంతలలో పడి ప్రమాదాలకు గురి అయ్యే అవకాశాలు ఉన్నందున ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే సత్యంలు వెంటనే స్పందించి సంబంధిత అధికారుల ద్వారా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## రాయికల్ మున్సిపల్ అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష

**సూర్య,రాయికల్**

రాయికల్ మున్సిపల్ పట్టణ అభివృద్ధి పనుల విషయంలో ఎమ్మెల్యే నివాసంలో జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాయికల్ పట్టణ అభివృద్ధి పనులకు 15 కోట్ల నిధులతో అవసరమైన అభివృద్ధి పనుల ప్రతిపాదనల విషయంలో రాయికల్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్,ఏఈ లక్ష్మీ, మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.రాయికల్ పట్టణంలో ప్రాధాన్యత ప్రకారం సిసి రోడ్లు, డ్రైనేజీలు, వరదల సమయంలో పట్టణంలో వరద నీరుకు అవసరమైన ప్రత్యేక డ్రైనేజీలు నిర్మాణం, చౌరస్తాలలో సుందరీకరణ పనులు, పార్కుల అభివృద్ధి, స్మశాన వాటికలు అభివృద్ధి, రాయికల్ పట్టణంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, తదితర పనుల విషయంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచనలు చేశారు.



## నేడు కొండగట్టు అంజన్న ఆలయం మూసివేత

**సూర్య మల్యాల**



చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 12:30 గంటలకు కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయాన్ని మూసివేస్తున్నట్టు ఆలయ ఈవో శ్రీకాంత్ రావు తెలిపారు. గ్రహణం ముగిసిన తర్వాత సోమవారం ఉదయం పుణ్యహవచనం సంప్రోక్షణ తిరుమంజనయు ఆరాధన నిర్వహించి ఉదయం 7 గంటల నుంచి భక్తులకు స్వామి వారిని దర్శించేందుకు అవకాశం కల్పిస్తున్నట్టు ఆలయ ఈవో తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులుఈ విషయాన్ని గుర్తించాలని పేర్కొన్నారు.

## పోలీసుల విధులకు ఆటంకపరిచిన వ్యక్తిపై కేసు నమోదు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని హనుమాన్ వాడలో శుక్రవారం అర్ధరాత్రి గణేష్ నిమజ్జన ఉత్సవంలో జగిత్యాల టౌన్ ఎస్సై రవి కిరణ్ వారి సిబ్బందితోపాటు విధులు నిర్వహిస్తుండగా కొంతమంది గణేష్ నిమజ్జనం చేసే వ్యక్తులు రోడ్డు బ్లాక్ చేసి ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నారు. అక్కడికి వెళ్లి ట్రాఫిక్ క్లియర్ చేద్దామని టౌన్ పోలీసులు ప్రయత్నించగా శంకులపల్లికి చెందిన బీరం రాజేష్ అతిగా మద్యం తాగి వచ్చి పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ విధులను ఆటంక పరిచినాడు. ఈ ఘటనలో జగిత్యాల టౌన్ కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పీ.కరుణాకర్ తెలిపారు.

## ఫోటో కొట్టు... బహుమతి పట్టు...

**- అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రోత్సాహకం**

**సూర్య మల్లాపూర్**



వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటో కొట్టు బహుమతి పట్టు అనే కార్యక్ర మానికి విశేష స్పందన లభించిందని ట్రస్ట్ వ్యవస్థాపకులు పుల్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండలంలోని చిట్టాపూర్ గ్రామ ఫ్రెండ్స్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడి మండపం ఉత్తమ మండ పంగా నిలిచిందని యూత్ సభ్యులను అభినందిస్తూ అమ్మ చారిటబుల్ ట్రస్ట్ బహుమతిని అందజేశారు. మట్టి వినాయకుడి మండపం ఏర్పాటు చేయడం స్ఫూర్తి దాయకమని పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరు భాగస్వా ములు కావాలని అన్నారు.

## భక్తులకు ఎనర్జీ డ్రింక్ ఉచితంగా పంపిణి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల పట్టణంలో శనివారం గణపతి నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న భక్తులకు శ్రీ వెంకటేశ్వర ఏజెన్సీ నిర్వాహకులు ఎనర్జీ డ్రింక్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. కంపెనీ ప్రమోషన్ లో భాగంగా జిప్ జాప్ ఎనర్జీ డ్రింక్ ను భక్తులకు ఉచితంగా పంపిణి చేశామని ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు. గణేష్ నిమజ్జనంలో ఎనర్జీ డ్రింక్ ఉచితంగా అందజేసిన ఏజెన్సీ నిర్వాహకులు కంపెనీ ప్రతినిధులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ నిర్వాహకులు సామ్రాట్, కంపెనీ ప్రతినిధి యుగేందర్ చారీ తదితరులు పాల్గొన్నారు.



### ఉద్యోగం కోల్పోయిన 43 మంది

# జేఎంఈటీ ట్రైనీలకు తిరిగి పునర్నియామకం

**- క్రమశిక్షణతో పనిచేస్తూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**- సీఎండీ నూనావత్ బలరాం నాయక్ సూచన**



**సూర్య, సెంటినరీకాలనీ**

సింగరేణి సంస్థలో జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీలుగా (జేఎంఈటీ) చేరి వివిధ కారణాలతో టెర్మినేట్ అయిన 43 మంది ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి వీలుగా సింగరేణి యాజమాన్యం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. సంస్థ చైర్మన్, ఎండీ నూనావత్ బలరామ్ నాయక్ ఆదేశాల మేరకు వారికి మరొక అవకాశాన్ని కల్పించేలా ఉత్తర్వులు విడుదల అయ్యాయి. గతంలో వీరంతా విధులకు గైర్హాజరు కావడం, అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించకపోవడం వల్ల విధుల నుంచి తొలగించడం జరిగింది.అయితే వారిని తిరిగి విధుల్లోకి తీసుకునే అంశంపై ఇటీవల డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్, సింగరేణి యాజమాన్యం, గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)కు మధ్య త్రైపాక్షిక ఒప్పందం జరిగింది. ఈ నేపథ్యంలో వీరిని తిరిగి విధుల్లోకి తీసుకోవడానికి వీలుగా యాజమాన్యం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా టెర్మినేట్ అయి పునర్ నియామకం పొందుతున్న 43 మంది జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీలకు ఇది తాజా నియామకంగా గుర్తించడం జరుగుతుంది. వీరంతా సంస్థ ఏర్పాటు చేసే హై పవర్ కమిటీ ముందుకు వెళ్లి తమ వివరాలు, ఓవర్ మెన్ సర్టిఫికెట్, గ్యాస్ టెస్టింగ్ ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్లు మొదలైనవి సమర్పించాల్సి ఉంటుంది.అనంతరం ఆ కమిటీ సూచన మేరకు మెడికల్ ఫిట్ నెస్ పరీక్షలకు హాజరు కావాల్సి ఉంటుంది. దాని ఆధారంగా ప్రాథమిక అపాయింట్మెంట్ ఆర్డర్లు జారీ చేస్తారు. తిరిగి ఉద్యోగంలో చేరిన జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీలు తమ మొదటి సంవత్సరంలో తప్పనిసరిగా కనీసం 190 మస్టర్లకు తగ్గకుండా విధులు నిర్వహించాలి.

**- మరో అవకాశం రావడం అదృష్టం... కష్టపడి పని చేయండి...**

ఈ ఒప్పందం ప్రకారం 24.07.2025 నాటికి టర్మినేట్ అయిన జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీల (జేఎంఈటీ) వయసు 45 సంవత్సరాల కంటే తక్కువ ఉండి, హైపర్ కమిటీలో దరఖాస్తు చేసుకొని మెడికల్ టెస్టులలో ఫిట్ అయినవారికి జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీ (జెఎంఈటి), టి అండ్ ఎస్ గ్రేడ్-సిగా పునర్నియామక పత్రాలను త్వరలో అందజేస్తామని సింగరేణి సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరక్టర్ నూనావత్ బలరాం నాయక్ తెలియజేశారు. తిరిగి ఉద్యోగాల్లో చేరుతున్న వీరంతా క్రమశిక్షణతో పనిచేసి వచ్చిన మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పోటీ మార్కెట్ లో ఉద్యోగాలను సాధించడం అతి కష్టంగా ఉంటోందని, అలాంటి సమయంలో ఒకసారి తొలగింపునకు గురైనప్పటికీ మరో విలువైన అవకాశం ఇస్తున్న కంపెనీకి ఉత్తమ సేవలు అందించాలని కోరారు.

## 500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు పూర్తి కావాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సెప్టెంబర్ చివరి నాటికి 500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. శనివారం ఆయిల్ ఫామ్ పంట సాగుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో 2500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్క లు నాటడం లక్ష్యమని, ఇప్పటివరకు 350 ఎకరాల లక్ష్యం మాత్రమే పూర్తి చేసినట్లు తెలిపారు.సెప్టెంబర్ చివరి నాటికి జిల్లాలో కనీసం 500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు జరిగేలా చూడాలని అన్నారు 10 ఎకరాలపైగా ఉన్న ప్రతి రైతు ప్రత్యేకంగా టార్గెట్ చేయాలని అన్నారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్యాలు కేటాయించాలని అన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలతో పాటు, డ్రిప్ ఏర్పాటుకు కూడా రైతుల నుంచి డీడీలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగుతో వచ్చే ఆదాయం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.ఆయిల్ పామ్ సాగు మొక్కలు నాటిన తర్వాత డ్రిప్ ఏర్పాటు ఆలస్యం కాకుండా చూడాలని అన్నారు.డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆయిల్ పామ్ ప్లాంటేషన్‌తో పాటు డ్రిప్ ఏర్పాటుకు సమాంతరంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, హార్టికల్చర్ అధికారులు జ్యోతి మహేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాస్తిక్ వెంకన్న వర్ధంతి సభను విజయవంతం చేయండి

**సూర్య, సెంటినరీకాలనీ**

కళాకారుడు నాస్తిక్ వెంకన్న ఐదో వర్ధంతి సభ ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు నిర్వహించడం జరుగుతుందని మానవ వికాస వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు పొనగంటి రాజనర్సు, జిల్లా అధ్యక్షులు జూల మోహన్‌లు ఒక ప్రకటనలో కోరారు. ఈ వర్ధంతి సభకు మానవ వికాస వేదిక జాతీయ అధ్యక్షులు బి.సాంబశివ రావు, హనుమంతరావు, రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మ భాస్కర్, ప్రధాన కార్యదర్శి రొంటాల బిక్షయ్య లతో పాటు తదితరులు హాజరు కావాలని తెలియజేశారు. ఈ వర్ధంతి సభకు కళాకారులు ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## ఫైవ్ స్టార్ రేటింగ్ పురస్కారం అందుకున్న ఓసీపీ-1

**- అభినందించిన జి.ఎం. నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీకాలనీ**



2023-24 సంవత్సరానికి కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్వహించిన జాతీయ గనుల స్టార్ రేటింగ్‌లో భాగంగా రామగుండం-3 ఏరియా లోని ఓసీపీ-1 ఉపరితల గని ఫైవ్ స్టార్ రేటింగ్ పురస్కారానికి ఎంపికైనది.ఇట్టి పురస్కారాన్ని ఈ నెల 4వ తేదీన ముంబాయిలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రివర్యులు జి.కిషన్ రెడ్డి చేతుల మీదుగా గని తరపున ఓసీపీ-1 మేనేజర్ రావుల పాపయ్య స్వీకరించారు. దీనిని పురస్కరించుకొని శనివారం జి.యం.కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇట్టి పురస్కారాన్ని ఓసీపీ-1 అధికారులు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావుకు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జీఎం నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ ఓసీపీ-1ఉపరితల గని వరుసగా రెండోసారి ఫైవ్ స్టార్ రేటింగ్ పురస్కారం సాధించినందుకు అధికారులకు, ఉద్యోగులకు, కార్మిక సంఘాల నాయకులకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు, ఈ పురస్కారం సాధించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వాములైన ప్రతి ఒక్కరికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో మున్ముందు చక్కని పనితీరును కనబరిచి మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, మేనేజర్ రావుల పాపయ్య, పర్యావరణ అధికారి కిషన్, సేఫ్టీ ఆఫీసర్ అజయ్ కుమార్, అధికారులు అశోక్ కుమార్, రమేష్, నజీర్ అహ్మద్, ఫణీంద్ర తదితరులు ఉన్నారు.

## డ్రాప్ ఓటర్ లిస్టు ప్రదర్శన

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం డ్రాఫ్ పోలింగ్ స్టేషన్ అండ్ డ్రాఫ్ ఓటర్ లిస్ట్ ప్రదర్శించినట్లు ఎంపీడీవో అల్లం పూర్ణ చందర్ రావు తెలిపారు.ఈ కార్యక్రమములో సూపరిడెంట్ శ్రీధర్, సీనియరు సహాయకులు రంగు రవి, జూనియర్ సహాయకులు భాగ్యలక్ష్మి, టైపిస్ట్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరా బావి వద్ద స్టార్టర్ వైర్లు చోరీ

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని బ్రాహ్మణపల్లి మంచి నీటి భావి వద్ద స్టార్టర్ నుండి మోటారుకు వెళ్లే రెండు కేబుల్ వైర్లు, ఫీజులను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలిం చారు. దీంతో బావి నుండి ప్రజలకు గ్రామ పంచాయితీ పైప్ లైన్ ద్వారా తాగు నీటి సరఫరా నిలిచిపోయింది. గతంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన నీటి సంపు నుండి విద్యుత్ మోటారు, వైర్లు, ఇతర సామాగ్రి చోరికి గురయ్యాయి. అప్పట్లో బసంత్‌నగర్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినా దొంగలను గుర్తించలేకపోయారు. ఇటీవలి కాలంలో అప్పన్నపేట్, బ్రాహ్మణపల్లి, రాగినేడు, బొంపెల్లి శివార్లలో వ్యవసాయ బావుల విద్యుత్ మోటార్లు, సర్వీస్ లేబుళ్లు ఎత్తుకెళ్లారు. రాత్రికి రాత్రే మోటార్లు, వైర్లు, ఫ్యూజులు మాయమవుతుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మోటార్లు, వైర్లు చోరిని అరికట్టాలని సంబంధిత అధికారులను రైతులు కోరుతున్నారు.

## జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎలక్షన్ పై సీఈవో ప్రత్యేక సమావేశం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాం పూర్ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జిల్లా పరిషత్ సీఈఓ కే. నరేందర్ జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణపై ప్రత్యేక సూచనలు సలహాలు మండలంలోని ఎలక్షన్ బూత్‌ల వివరాలు అడిగి తెలుసుకున్నాడు. పగడ్బందీగా ఎన్నికల నిర్వహణ జరపాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పూర్ణచందర్ సూపర్ రావు, పర్యవేక్షకులు శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ రంగు రవి,జూనియర్ అసిస్టెంట్ భాగ్య లక్ష్మి,టైపిస్ట్ లక్ష్మణ్,యం రమేష్, రాజేష్, కుమార్ పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా 48 మంది ఎంపిక

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా 48 మందిని ఎంపిక చేసి చేసినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి శనివారం తెలిపారు. జాతీయ పాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాశాఖ పరిధిలో పనిచేస్తున్న 48 మందిని ఉత్తమ ఉపాధ్యాయులను ఈనెల 8వ తేదీ సోమవారం రోజున సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో మధ్యాహ్నం మూడు గంటలకు ఘనంగా సత్కరించనున్నట్లు తెలిపారు.

## సకాలంలో ఇసుక లభ్యత సర్వే రిపోర్ట్ తయారు చేయాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఇసుక లభ్యత సర్వే రిపోర్టును సకాలంలో తయారు చయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టరేట్‌లో మైనింగ్ శాఖ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇసుక లభ్యత సంబంధించి జిల్లా సర్వే నివేదికను రెవెన్యూ శాఖ, మైన్స్ అండ్ జియాలజి, టిజిఎండిసి, గ్రౌండ్ వాటర్, అటవీశాఖ, నీటిపారుదల శాఖ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ అధికారులు సంయుక్తంగా పరిశీలించి అక్టోబర్ 1 నాటికి ప్రభుత్వానికి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా సర్వే రిపోర్ట్ ఆధారంగా లీజులు అనుమతి ఇవ్వడం జరుగుతుందని, ఇసుక తవ్వకాలకు పర్యావరణ అనుమతులు లభిస్తాయని, నిబంధనల ప్రకారం సర్వే రిపోర్ట్ కట్టుదిట్టంగా తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి శాఖ తమకు సంబంధించిన నివేదికలను సెప్టెంబర్ 15 లోపు అందజేయాలని తద్వారా తుది నివేదిక అక్టోబర్ 1 నాటికి సిద్ధం చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు ఏడి మైన్స్ శ్రీనివాస్, లావణ్య, శివయ్య, శ్రీనివాస్, బావ్ సింగ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ.ఎం.ఆర్.ఎస్. క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభం

**- క్రీడలు పకడ్బందీగా నిర్వహించాలి - మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**- మర్రిమడ్ల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో 5వ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సెలక్షన్‌ను ప్రారంభించిన సంక్షేమ శాఖ మంత్రి, ప్రభుత్వ విప్**

**సూర్య కోనరావుపేట**

ఈ.ఎం.ఆర్.ఎస్. క్రీడా పోటీలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.శనివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కొనరావుపేట మండలం మర్రిమడ్ల నందు గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో 5వ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సెలక్షన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ , జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝులతో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, మంత్రి స్థాయిలో నేడు కొనరావు పేట మండలంలో జరుగుతున్న ఈఎంఆర్ఎస్ క్రీడా పోటీలకు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తక్కువ సమయంలో క్రీడ పోటీల నిర్వహణకు మంచి ఏర్పాటు చేసిన అధికారులను సిబ్బందిని మంత్రి అభినందించారు. రాష్ట్ర నలుమూలల నుంచి నేడు 1200 మంది పైగా విద్యార్థులకు క్రీడా పోటీలు జరుగుతున్నాయని అన్నారు. ఇండోర్ & ఔట్ డోర్ క్రీడా పోటీలను ప్రణాళిక ప్రకారం పక్కగా నిర్వహించాలని అన్నారు.

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ**

పేదలకు మంచి విద్యార్థి అందించాలని లక్ష్యంతో గురుకులాలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. గురుకుల లో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారని, అనేకమంది కలెక్టర్, ఎస్పీ లాయర్లు డాక్టర్లు ఇంజనీర్లు వంటి గొప్ప స్థానాలకు ఎదిగారని అన్నారు.దేశం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం సూచన ప్రకారం పిల్లలంతా కళలు కన్ని వాటిని సాకారం చేసుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, గురుకులాలో ఉపాధ్యాయులు చెప్పే మాటలు పాటించాలని అన్నారు. చిన్నారులలో ఉన్న సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. ఉపాధ్యాయుల అంతర్గత బదిలీలు, పదోన్నతుల కల్పన, గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల, ప్రతి నియోజక వర్గ పరిధిలో 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం, అడ్వాన్స్ ట్రేడ్ సెంటర్ ల ద్వారా ప్రత్యేక నైపుణ్యా శిక్షణ అందించడం నువ్వంటే అనేక కార్యక్రమాలను విద్యాశాఖలు ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.



**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ**

ఈఎంఆర్ఎస్ క్రీడా పోటీలలో విద్యార్థులంతా ఉత్సాహంతో పాల్గొనాలని, మన రాష్ట్రం నుంచి అధికంగా క్రీడాకారులు ఎంపిక చేసి జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనాలని కలెక్టర్ ఆకాంక్షించారు. క్రీడలు ఆడే సమయంలో గెలవడం పోవడం ముఖ్యం కాదని పాల్గొనడం చాలా కీలకమని, క్రీడల వల్ల విద్యార్థులకు మంచి క్రీడా స్ఫూర్తి లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. రాబోయే మూడు రోజుల పాటు ఈఎంఆర్ఎస్ క్రీడ పోటీల సందర్భంగా విద్యార్థులందరికీ మంచి ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. క్రీడ పోటీల నిర్వహణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈఎంఆర్ఎస్ సెక్రటరీ సీతా మహాలక్ష్మి మాట్లాడుతూ,లి 5వ జాతీయ ఈఎంఆర్ఎస్ స్పోర్ట్స్ సెలక్షన్ మీట్ నేడు జరుగుతుందని, ఇందులో 300 మంది క్రీడాకారులు తెలంగాణ రాష్ట్రాన్ని జాతీయ ఈఎంఆర్ఎస్ క్రీడ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. లక్ష్యం దిశగా మొదటి అడుగు వేయడం చాలా కీలకమని అన్నారు. మనం ఏదైనా సాధించాలి అనుకుంటే కంఫర్ట్ జోన్ నుంచి బయటకు రావాలని అన్నారు. అనంతరం మంత్రి, విప్, జిల్లా కలెక్టర్ లకు స్కూల్ యాజమాన్యం సన్మానం చేశారు. కబడ్డీ క్రీడా పోటీలను మంత్రి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రాజు, వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి, ఆర్డిఓ రాధా బాయి, విద్యార్థిని విద్యార్థులు ప్రిన్సిపాల్ లు, పిఈటిలు, సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## వేములవాడ ఆసుపత్రికి అంబులెన్స్ అందజేత

**సూర్య వేములవాడ**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తన సొంత నిధులతో వేములవాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అంబులెన్స్‌ను అందించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ వెహికల్ ఇంఛార్జీ సాంబాయిపల్లి శ్రీనివాస రెడ్డి ఈరోజు ఆ అంబులెన్స్‌తో పాటు వాటికి సంబంధించిన పత్రాలను వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రి అధికారులకు అందజేశారు. వేములవాడ నియోజకవర్గంలో రోగులకు అత్యవసర సేవలు అందించేందుకు ఈ అంబులెన్స్ ఎంతగానో ఉపయో గపడనుంది. బండి సంజయ్ గతంలోనూ వేములవాడసహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులకు పెద్ద ఎత్తున వైద్య పరికరాలను అందించారు. గతంలో తన పుట్టినరోజు సందర్భంగా సొంత ఖర్చులతో వివిధ ప్రభుత్వ ఆసుపత్రులకు రూ.3 కోట్ల విలువ గల వైద్య పరికరాలను అందించారు. కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి పెద్ద ఎత్తున మెడికల్ ఎక్విప్ మెంట్లను అందించారు. కరోనా సమయంలోనూ వేలాది మందికి రెమిడిసివర్ ఇంజక్షన్లను, పీపీఈ కిట్లను అందజేసి ప్రాణం పోశారు. బీజేపీ సురక్షా పేరిట వేలాది మందికి ఉచితంగా కాన్సంట్రేటర్స్, రక్త దానం చేశారు. త్వరలోనే కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ (సీఎస్ఆర్) కింద దాదాపు రూ.5 కోట్ల విలువైన వైద్య పరికరాలను అందించేందుకు ప్రతిపాదనలను కూడా సిద్ధం చేశారు. అతి త్వరలోనే ఆయా పరికరాలను వేములవాడసహా పలు ప్రభుత్వ ఆసుపత్రులకు అందించనున్నారు.



## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

**సూర్య, హుజురాబాద్**

ప్రపంచంలోని అన్ని వృత్తుల్లో ఉపాధ్యాయ వృత్తి గొప్పనైనది, పవిత్రమైనదని, అలాంటి వృత్తిలో పనిచేసేవారు భగవంతునితో సమానమని హుజురా బాద్ బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయ ఇంచార్జి కల్పన అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని తమ విద్యాలయంలో గురుపూ జోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో తల్లిదండ్రుల తర్వాత గురువుకే స్థానం ఉందని, గురువు విద్యార్థుల్లో చెడు ఆలోచనలను తొలగించి వారిని సన్మార్గంలో నడిపించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ బ్రహ్మకుమారి విశ్వవిద్యాలయ ఇంచార్జి శ్రీవాణి, ట్రస్మా అధ్యక్షులు వి. వెంకటేశ్వర్లు, పి. రవీందర్ రెడ్డి, బి. రాజ్ కుమార్, పి. కిరణ్ కుమార్, ఈశ్వరయ్య, రాజయ్య, ఏ. మహిపాల్ రెడ్డి, జ్యోతి రాణి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మట్టి గణపతుల నిర్వాహకులకు పర్యావరణ రక్షక్ సేవ పురష్కారాలు

**సూర్య,రాయికల్**

ప్రజా చైతన్య వేదిక అధ్వర్యంలో నిర్వహించనున్న మండల స్థాయి పర్యావరణ రక్షక్ సేవ అవార్డులు అందజెయ్యనున్నామనీ ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ చింతకుంట సాయికుమార్ తెలిపారు.రాయికల్ మండల వ్యాప్తంగా మట్టి గణపతి విగ్రహాలు ప్రతిష్టించిన యువజన,కుల సంఘాలను పర్యవరణ్ రక్షక్ సేవా అవార్డులు అందజేయనున్నట్లు,వివిధ ప్రకృతి రక్షణ,ప్లాస్టిక్ నివారణ కు కృషి చేస్తున్న సామజిక సేవకులను కూడ ఇట్టి అవార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చు అని,వివరాలను వాట్స్ అప్ ద్వార 9849909634 నెంబర్ కు పంపించగలరనీ ఆయన తెలిపారు.

## ఫోక్సో చట్టంపై విద్యార్థినులకు అవగాహన...

**సూర్య గంభీరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినిలకు ఫోక్సో చట్టం, హక్కుల పైన శిశు సంక్షేమ శాఖ సిబ్బంది కేసు వర్కర్ సాయిరాం శనివారం అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో ఏదైనా అవసరం వస్తే 1098కు కాల్ చేయాలని సూచించారు. ఇందులో భాగంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసంత ఉపాధ్యాయులు రాద, రోజా విద్యార్థులు పాల్గొన్నారు.

## బోయినపల్లి మండల గ్రామ పాలన అధికారుల నియామకం

**సూర్య బోయినపల్లి**

మండలంలో శనివారం కలెక్టర్ గ్రామ పాలన అధికారుల నియామక ఉత్తర్వులు అందజేశారు. గ్రామాల వారిగా విలాసాగర్ కావేరి తిరుపతి, నర్సింగాపూర్ కోడూరి ఆంజనేయులు, కొత్తపేట మానువాడ మల్లాపూర్ లకు సామర్ల నరేందర్, కొదురుపాక శభాష్ పల్లి (ఓల్డ్) మహమ్మద్ నజీర్, బోయినిపల్లి గూడేపు జ్యోతి,బూరుగుపల్లి స్తంభంపల్లి లకు పిట్ల భబిత, మల్కాపూర్ తడగొండ మాసమేని కవిత,వరద వెల్లి భూపెల్లి జయసుధ, విలాసాగర్ (1)కు మేడిపల్లి మేఘమాల గ్రామాల వారీగా జిపిఓలను నియామకం చేసినట్లు ఇన్చార్జి తహసిల్దార్ భూపేష్ తెలిపారు.

## పాఠశాలకు ప్రింటర్ వితరణ...

**- పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ రాకేష్ గౌడ్**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు గర్జనపల్లి గ్రామ ఉద్యోగులు సమకూర్చిన రూ.20వేల విలువగల కలర్ ప్రింటర్ ను పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ రాకేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ రాకేష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యుత్,మూత్రశాలలు, స్కావెంజర్, ఆధునిక పాఠశాల గదులు వంటి అన్ని రకాల మౌలిక సౌకర్యాలు ప్రభుత్వం కల్పించిందని, ప్రభుత్వ పరిధిలో లేని అవసరాలు తాము తీరుస్తామని తెలిపారు. విద్యార్థులు బాగా కష్టపడి చదువుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంగల శ్రీనివాస్, కమిటీ సభ్యులు గజ్జెల ప్రశాంత్, న్యాత రాజశేఖర్, ఉపాధ్యాయులు కూలేరి ప్రేమ్ సాగర్, రవి నాయక్, మంజుల, కవితలు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో సోషల్ వెల్ఫేర్ కమిషనర్ సీతాలక్ష్మి

**సూర్య,వేములవాడ**



శ్రీ రాజరాజేశ్వర స్వామిని రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ కమిషనర్ సీతా లక్ష్మి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మండపంలో వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు. ఆలయ కార్యనిర్వాహక అధికారి (ఈవో) రమాదేవి సీతాలక్ష్మికి స్వామివారి ప్రసాదాన్ని అందించారు. వారి వెంట ప్రోటోకాల్ సహాయక నిర్వహణ అధికారి జి. అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, నూగు రు నరేందర్, జూనియర్ అసిస్టెంట్ సింహాచార్యులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## తడగొండ కుల సంఘ భవనాలకు నిధులు మంజూరు...

**- ఎమ్మెల్యే కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన వన్నెల రమణారెడ్డి**

**సూర్య బోయినపల్లి**

మండలంలోని తడగొండ గ్రామ రెడ్డి సంఘానికి, మాల సంఘానికి చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు రెడ్డి సంఘానికి 5 లక్షలు రూపాయలు,మాల సంఘానికి 5లక్షలు మంజూరు ఇచ్చిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా. ఈ సందర్భంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కి జిల్లా కలెక్టర్ కు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి కుల సంఘ సభ్యులు , మండల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో

# మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

వరద ప్రభావిత ప్రాంతాల్లో మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన పనుల పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో దెబ్బ తిన్న రోడ్లు, అంగన్వాడి భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలు, త్రాగు నీటి పైప్ లైన్, పి. హెచ్.సి, ప్రభుత్వ పాఠశాలలు, విద్యుత్ తీగలు స్తంభాలు మొదలగు మౌలిక వసతుల మరమ్మత్తు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి



పూర్తి చేయాలని, ప్రజలకు ఎక్కడ అసౌకర్యం కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాలలో మరమ్మత్తు పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, మన జిల్లాకు వచ్చిన నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సోమవారం నాటికి వరద ప్రభావిత ప్రాంతాల మరమ్మత్తు పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. వరద ప్రాంతాల్లో చేపట్టే పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు పాస్ చేయాలని కలెక్టర్ కోశాధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో డి.పి.ఓ వీర బుచ్చయ్య, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, డీఈవో మాధవి, జిల్లా ఇన్చార్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారి వాణి శ్రీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు...

### - కబడ్డీ క్రీడోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

### - అట్టహాసంగా మానేరులో అర్బన్ ఎస్జీఎఫ్ కబడ్డీ పోటీలు ప్రారంభం

**సూర్య కరీంనగర్**

ప్రస్తుత కాలంలో విద్యార్థులకు క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సుడా చైర్మన్ కోమడిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్ అర్బన్ క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మానేరు విద్యాసంస్థల సౌజన్యంతో కరీంనగర్ పద్మనగర్ లోని మానేరు సీబీఎస్ఈ పాఠశాలలో నిర్వహించిన ఎస్జీఎఫ్ అర్బన్ కబడ్డీ పోటీలను ఆయన లాంచనంగా ప్రారంభించారు. అంతకుముందు ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పతాకాన్ని ఆవిస్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. నూతన క్రీడా పాలసీతో పాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తుండడం గర్వకారణమన్నారు. జిల్లాలో మానేరు విద్యాసంస్థలు క్రీడారంగాని చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా విద్యాసంస్థల ఆధ్వర్యంలో జాతీయ, రాష్ట్ర పోటీలు జరుగడం ఆనందించదగ్గవిషయమన్నారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ పోటిల్లో రాణించి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. సుడా పరంగా జిల్లాలో క్రీడారంగ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి మాట్లాడుతూ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో విద్యతో పాటు క్రీడలకు సముచిత స్థానాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో రాణించిన వారు అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. భవిష్యత్‌లో మానేరు విద్యాసంస్థల ఆధ్వర్యంలో జాతీయ పోటీల నిర్వాహణకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. అనంతరం సుడా చైర్మన్ క్రీడాకారులు పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కాసేపు అతిథులతో సరదాగా కబడ్డీ ఆడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్, ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, ఉపాధ్యాక్షులు తుమ్మల రమేశ్ రెడ్డి, ఎస్జీఎఫ్ కార్యదర్శి వేణు గోపాల్, తెలంగాణ కబడ్డీ సంఘం ఉపాధ్యాక్షులు సీహెచ్ సంపత్ రావు, పెటా టీఎస్ అధ్యక్ష కార్యదర్శులు బాబు శ్రీనివాస్, ఆదేపు శ్రీనివాస్, అర్బన్ ఎస్జీఎఫ్ కార్యదర్శి అంతటి శంకరయ్య, సైక్లింగ్, వుషు క్రీడా సంఘాల అధ్యక్షులు బుర్ర మధుసూదన్ రెడ్డి, బార విద్యాసాగర్, పీపీఈటీఏ అధ్యక్ష కార్యదర్శులు బత్తిని శ్రీధర్, దారం గౌతం రెడ్డితో పాటు పీడీ,పీఈటీలు సిలివేరి మహేందర్, కూరపాటి లక్ష్మీనారాయణ, ఆనంద్, శ్రీధర్ రెడ్డి, చిరంజీవి, లింగారావు తదితరులు పాల్గొన్నారు.


# జ్ఞానం - మార్గదర్శకత్వం పట్ల కృతజ్ఞత

### - అద్వితలో ఉపాధ్యాయ దినోత్సవం



**సూర్య కరీంనగర్**

అద్విత ఇంటర్నేషనల్ స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఎంతో ఆనందం, కృతజ్ఞత, ఆప్యాయతలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ ప్రత్యేక సందర్భానికి చైర్మన్ కొమరయ్య సౌగాని, డైరెక్టర్ అనుదీప్ సౌగాని హాజరు ఉపాధ్యాయులు, విద్యార్థులందరికీ ప్రేరణనిచ్చింది. ఈ వేడుక పూర్తిగా విద్యార్థి కేంద్రిత కార్యక్రమంగా సజీవంగా రూపకల్పన చేయబడింది. విద్యార్థులు నాటికలు, పాత్రధారణలు, పాటలు, నృత్యాలు ప్రదర్శిస్తూ ఉపాధ్యాయుల విలువను సృజనాత్మకంగా వ్యక్తపరిచారు. ముఖ్య ఆకర్షణగా అందరు ఉపాధ్యాయుల సత్కారం జరిగింది, ఇందులో విద్యార్థులు మాటలతో, ప్రదర్శనలతో,



కానుకలతో తమ గాఢమైన కృతజ్ఞతను తెలియజేశారు. ప్రిన్సిపాల్ మాధురి శ్వేత ఉపాధ్యాయుల అచంచలమైన నిబద్ధతను ప్రశంసించి, నిజమైన బోధన అనేది కేవలం జ్ఞానాన్ని అందించడం మాత్రమే కాకుండా, హృదయాలను తాకి భవిష్యత్తులను స్ఫూర్తి పరచడం అని విద్యార్థులకు గుర్తు చేశారు. వైస్ ప్రిన్సిపల్ కూడా ఉపాధ్యాయుల కృషిని అభినందించి, విద్యార్థుల హృదయపూర్వక గౌరవాన్ని ప్రశంసిస్తూ ప్రోత్సాహకరమైన మాటలు చెప్పారు. తమ ప్రేరణాత్మక ప్రసంగాలలో, కొమరయ్య సౌగాని, అనుదీప్ సౌగాని ఉపాధ్యాయుల నిబద్ధతను ప్రశంసించి, వారు ఆవేశం, కట్టుబాటుతో యువ మేధావులను మార్గనిర్దేశం చేసి తీర్చిదిద్దే తమ సేవా యాత్రను కొనసాగించాలని ప్రోత్సహించారు. చిరునవ్వులు, ఆనందం, అనుబంధం నిండిన ఈ వేడుక మొత్తం అద్విత కుటుంబానికి చిరస్మరణీయంగా నిలిచింది.

## బంగారం చోరికి పాల్పడిన వ్యక్తి అరెస్టు

**సూర్య, వీణవంక**




జల్సాలకు అలవాటు పడి పేకాట ఆడుతూ బాగా నష్టపోయి అయిదు చోట్ల బంగారం ఆభరణాలు దొంగతానాలు చేస్తూ పోలీసులకు పెట్రోలింగ్‌లో పట్టుబడిన సంఘటన వీణవంక మండలంలో చోటు చేసుకుంది. హుజురాబాద్ ఏసిపి మాధవి తెలిపిన వివరాల మేరకు మండలంలోని కోర్కల్ గ్రామానికి చెందిన కొలిపాక రవి పోలీస్ పెట్రోలింగ్‌లో భాగంగా పట్టుకున్నామని తెలిపారు. వీణవంక మండలంలోని మామిడాలపల్లి, దేశాయిపల్లి, చల్లూరు, జమ్మికుంటలోని కొత్తపల్లి, మానకొండూర్ లోని అన్నారం లలోని వృద్ధుల పై ఇతడు టార్గెట్ పెట్టుకొని దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. మొత్తం కలిపి 14 తులాల బంగారం చోరి చేసినట్టు, సుల్తానాబాద్ లోని ముత్తుట్ పిన్ కేర్ పెట్టినట్లు తెలిపారు. ఇందులో ప్రస్తుతం 11 తులాలు రికవరి చేశామని, మిగతా బంగారంలో కొంత మహారాష్ట్రలో గుర్తు తెలియని వ్యక్తికి అమ్మినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏసిపి వెంట జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీ నారాయణ, ఎస్ఐ తిరుపతిలు ఉన్నారు. కాగా చాకచక్యంగా పట్టుకున్న పోలీస్ సిబ్బంది మోహన్ కుమార్ రెడ్డి, రమేష్‌లకు ఏసిపి మాధవి రివార్డ్ అందజేసి వారిని అభినందించారు.





## అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థినికి గిన్నిస్ రికార్డు గౌరవం

**సూర్య కరీంనగర్**



అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల ఆరో తరగతి విద్యార్థిని గజబింకార్ శ్రీ నిత్య ప్రతిష్టాత్మక గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. హైదరాబాద్‌లో భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన 4500 మంది కళాకారులతో కూచిపూడి నృత్య ప్రదర్శనలో ఆమె అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రికార్డులో నిలిచింది. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి విద్యార్థిని అభినందించి, విద్యతో పాటు కళల్లోనూ ప్రతిభ చూపాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పారమిత హెరిటేజ్ పాఠశాల ప్రధానోపాధ్యాయునికి గురుబ్రహ్మ పురస్కారం

**సూర్య కరీంనగర్**



స్థానిక నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు పరంకుశం గోపికృష్ణకి పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని గురుబ్రహ్మ పురస్కారాన్ని శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ మాజీ ఐ.ఏ.ఎస్ జయప్రకాష్ నారాయణ్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారని పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు తెలియజేశారు. శ్రీనివాస రామానుజన్ మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్‌లో రాష్ట్రస్థాయిలో మూడు ప్రథమ ర్యాంకులు, రెండు ద్వితీయ ర్యాంకులు, ఒక తృతీయ స్థానం, మరొక నాలుగవ స్థానం విద్యార్థులు సాధించినందుకు గాను, విద్యారంగానికి విశేష కృషి చేస్తున్నందుకుగాను శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు ఈ పురస్కారాన్ని ప్రదానం చేయడం జరిగింది. ఈ పురస్కారాన్ని అందుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపికృష్ణని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాద్ రావు, డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, రష్మిత, టి. యస్. వి రమణ, వినోద్ రావు, వి. యు. యం. ప్రసాద్, హనుమంతరావు, కో-ఆర్డినేటర్స్, ఉపాధ్యాయులు అభినందించారు.

## జీఎస్టీపై మోదీ ప్రభుత్వ సంచలన నిర్ణయం

**- బొంతల కళ్యాణ్ చంద్ర**

**సూర్య కరీంనగర్**



దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రజలందరూ వినియోగించే 80% వస్తువులపై పన్నులు తగ్గించడం ఇదే తొలిసారి అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. మునుపటి నాలుగు పన్ను శ్లాబులను రద్దు చేసి మూడు అంచెల సులభ విధానం తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువులకు 5%, సాధారణ వస్తువులకు 18%, విలాసవంతమైన, హానికరమైన వస్తువులకు 40% జీఎస్టీ అమలు చేయనుందని తెలిపారు. 28% శ్లాబును పూర్తిగా తొలగించి, గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, మెడిసిన్స్, బీమా రంగాల్లో పన్నులు గణనీయంగా తగ్గించారని చెప్పారు. ఈ సంస్కరణలతో వినియోగదారులపై పన్ను భారం తగ్గి, దేశీయ మార్కెట్లు ఉత్సాహం సంతరించుకుని, వ్యాపారులకు మద్దతు లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## రాములోరి హుండీ ఆదాయము రూ. 8,59,961

**సూర్య ఇల్లందకుంట**



అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం యొక్క హుండీలను దేవాదాయ ధర్మదాయ శాఖ, ఆలయ కార్య నిర్వహణ అధికారి, ఆలయ రెనోవేషన్ కమిటీ చైర్మన్, రేనోవేషన్ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో లెక్కించగా రూ. 8,59, 961/-ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి. సత్యనారాయణ, కార్యనిర్వాహణాధికారి కందుల సుధాకర్, ఆలయ రెనోవేషన్ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు, అర్చకులు శేషం వంశీధరాచార్యులు, మడికొండ నవీన్ కుమార్ శర్మ, సిబ్బంది మోహన్, మల్లారెడ్డి, సురేందర్ రావు, ప్రవీణ్, రమేష్, రాజేందర్, శ్రీరామ సేవా సమితి, అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఓల్డ్ హైస్కూల్ భవనాన్ని సైన్స్ మ్యూజియంగా మార్చాలి

## - విద్యార్థులకు ఉపయోగపడేలా మ్యూజియంను తీర్చిదిద్దాలి

## - వారంలోగా పాఠశాల తరగతులను నూతన భవనంలోకి తరలించాలి - కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్**

ఓల్డ్ హైస్కూల్ భవనాన్ని సైన్స్ మ్యూజియంగా విద్యార్థులకు ఉపయోగపడేలా ఆధునికంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. అవసరమైన నిధులు కేటాయిస్తామని.. పారదర్శకంగా సద్వినియోగం చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని పురాతన ఉన్నత పాఠశాల భవనంలో కొనసాగుతున్న సైన్స్ మ్యూజియంను శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఈవో చైతన్య జైనీతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పురాతన పాఠశాల తరగతులను పక్కనున్న నూతన



భవనంలోకి వారం రోజుల్లోగా తరలించాలన్నారు. ప్రస్తుతం అక్కడే కొనసాగుతున్న డీసీబీ (ఉమ్మడి జిల్లా పరీక్షల విభాగం) కార్యాలయం మరోచోటకు, ఓపెన్ స్కూల్ కేంద్రం సీతారాపూర్‌లోని ఎంపీపీఎస్ పాఠశాల సమీప భవనంలోకి తరలించాలన్నారు.ఈ సందర్భంగా సైన్స్ మ్యూజియం కలియ తిరుగుతూ మినీ ప్లానిటోరియం, డైనోసారోస్, ఇతర సైన్స్ పరికరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. పురాతన పాఠశాల భవనాన్ని పూర్తిగా సైన్స్ మ్యూజియానికే కేటాయించాలన్నారు. సైన్స్ మ్యూజియంలో రోబోటిక్స్, అటల్ టింకరింగ్ ల్యాబ్, ఆర్ట్ %డ%క్రాఫ్ట్ కంప్యూటర్ ల్యాబ్ కోసం ప్రత్యేక గదులు, విద్యార్థుల కోసం సెమినార్ హాల్ ఏర్పాటు చేయాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహించకుండా సకాలంలో మరమ్మత్తులు చేపట్టి పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. వారి వెంట సమగ్ర శిక్ష జిల్లా కోఆర్డినేటర్ అశోక్ , జిల్లా సైన్స్ అధికారి జైపాల్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# పట్టణాలలో పారిశుధ్య పనులపై స్పెషల్ ఫోకస్ పెట్టాలి

## - కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పట్టణాలలో పారిశుధ్య పనులతో పాటు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సమర్థవంతమైన పాలన జరగాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శనివారం మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలో పనితీరుపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్లపై పశువులు ఉండకుండా గోశాలలకు తరలించాలని, కోతుల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఎక్కడ డార్క్ ఏరియా ఉండకుండా అవసరమైన విద్యుత్



స్తంభాలు, లైట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆటంకాలు లేకుండా మంచినీటి సరఫరా చేయాలని అన్నారు. వీధి కుక్కలను పందులను ఊరికి దూరంగా తరలించాలని పట్టణ ప్రణాళికలో భాగంగా ఎటువంటి ఆక్రమణలు రోడ్లపై లేకుండా చూడాలని అనుమతి లేని నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు.ఇంటి పన్ను ఆస్తి పన్ను డెడ్లైన్ ప్రకారం వంద శాతం వసూలు చేయాలని , పట్టణాల్లోని మురికి కాలువలు, నాళాలలో సిల్టును పూర్తిస్థాయిలో తొలగించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పట్టణ ప్రాంతాలలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి , అమృత్ 2.0 క్రింద చేపట్టిన పలు అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, అభివృద్ధి పనులు నాణ్యతతో జరిగేలా ఎప్పటికప్పుడు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు మంథని వెంకన్న, సుల్తానాబాద్ రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## - ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

## - జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**సూర్య కొడిమ్యాల**




కొడిమ్యాల మండల కేంద్రం లో శనివారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ అకస్మికంగ తనిఖీ చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ లో జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలను, స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఫార్మసీ విభాగంలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. రోగులకు కావలసిన మందులు. (మెడిసిన్) అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యులకు ఆదేశించారు . ఆసుపత్రిలో ఎంత మంది ఇన్ ఔట్ పేషెంట్ వస్తున్నారో ఆరా తీశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఔట్ పేషంట్ లలో వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని. రోగి లక్షణాలు రికార్డు చేయాలి ముందస్తుగా వ్యాధి నిర్ధారణ జరిగితే మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని , సమయ పాలన పాటించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట, జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, ఏపీఆర్ఓ లక్ష్మణరావు, జిల్లా వైద్య ప్రోగ్రామ్ ఆఫీసర్ శ్రీనివాస్ కొడిమ్యాల మండల్ ఎంపీడీవో స్వరూప, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బొజ్జ గణపయ్య....వెళ్ళిరావయ్యా......!

## - జగిత్యాలలో ఘనంగా నిమజ్జనం వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం గణపతి నిమజ్జనం వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు గణపతి బప్పా మోరియా అంటూ గణపయ్యను సాగనంపారు. పట్టణంలోని బీట్ చౌరస్తా, కొత్త బస్ స్టాండ్ చౌరస్తా, తహసీల్ చౌరస్తా మరోవైపు నుండి అన్నపూర్ణ చౌరస్తా, పాత బస్టాండ్ చౌరస్తా, బైపాస్ చౌరస్తా ల మీదుగా గణపతుల శోభాయాత్ర టవర్ వద్ద నుండి చింతకుంట చెరువు వరకు తీసుకువెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. బ్యాండు బాజాలు, డిజే పాటలతో ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ గణపతికి



వీడ్కోలు పలికారు. చింతకుంట చెరువు వద్ద మున్సిపల్ సిబ్బంది ద్వారా ఎప్పటిప్పుడు సానిటేషన్ చేపించారు. అవాంచనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా వ్యాప్తంగా 1000 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్టు ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు 11 మంది ట్రాన్స్ జెండర్ లను నియమించారు. శుక్రవారం 120 గణపతలను నిమజ్జనం చేయగా శనివారం సుమారు 240 గణపతులను నిమజ్జనం చేశారు. నిమజ్జన వేడుకలు అర్ధరాత్రి వరకు కొనసాగనున్నాయి.





# మంత్రి లక్ష్మణ్ కుమార్ కు స్వాగతం పలికిన ప్రభుత్వ విప్

**సూర్య వేములవాడ:1**



వేములవాడ నియోజకవర్గ పరిధిలో పలు కార్యక్రమాల్లో పాల్గొనడానికి వేములవాడకు విచ్చేసిన రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్ కి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తేనేటి విందులో పాల్గొన్నారు.

# నేడు రాజన్న ఆలయం మూసివేత

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయాన్ని ఆదివారం సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా తాత్కాలికంగా మూసివేయనున్నారు. ఆదివారం 11.25 గంటల నుంచి మొదలుకొని 8వ తేదీ సోమవారం తెల్లవారు జామున 3.45 గంటల వరకు ఆలయ మూసివేయనున్నట్లు ఆలయాధికారులు, అర్చకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం శ్రీ స్వామి వారికి పూజలు నిర్వహించిన అనంతరం ఉదయం 11.30 గంటలకు ఆలయం మూసివేసి సోమవారం గ్రహణ మోక్షం అనంతరం వేకువ జామున 3.45 గంటలకు ఆలయ సంప్రోక్షణ ఆలయ శుద్ధి, స్వామివారికి ప్రాతఃకాల పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతిస్తామని, ఈ రెండు రోజులపాటు భక్తులచే నిర్వహించే ఆర్జిత సేవలను రద్దు చేస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. అట్లాగే ఆదివారం రాత్రి 9 గంటల 56 నిమిషాలకు ప్రారంభమై 1:26 నిమిషాల వరకు దాదాపు మూడున్నర గంటల పాటు రాహు గ్రస్త చంద్రగ్రహణం ఉంటుందని, శతభిష, పూర్వాభద్ర నక్షత్రం, కుంభ రాశి వారు గ్రహణాన్ని చూడకూడదని గ్రహణ మోక్ష అనంతరం దానాలు నిర్వహించాలని, పిల్లలు వృద్ధులు, గర్భిణీలు జాగ్రత్తలు పాటించాలని ఆలయ అర్చకులు స్పష్టం చేశారు.

# రైతులను వెంటాడుతున్న యూరియా కష్టాలు

## - సద్ది అన్నం తో సహకారసంఘం ఎదుట పడిగాపులు

**సూర్య ధర్మారం**



ధర్మారం మండల రైతులకు యూరియా కష్టాలు తీరడం లేదు. శనివారం నాడు మండలం లోని పత్తిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంగం ముందు రైతులు సద్ది అన్నం వెంట తెచ్చుకుని యూరియా కోసం లైన్ల లో ఉండాల్సిన దుస్థితి నెలకొన్నది. సహకార సంఘానికి యూరియా బస్తాలు వచ్చాయని తెలిసి సంగం పరిధిలోని పత్తిపాక. నర్సింగపూర్. మల్లపూర్. కమ్మరికాన్ పేట. తండా (కె ). నాయకం పల్లె. గ్రామాల నుండి దాదాపు 400 మంది రైతులు ఉదయాన్నే తరలివచారు. వారి వెంట తెచ్చుకున్న భూమి పాస్ బుక్. ఆధార్ కార్డు జీరాక్స్ ప్రతులను లైనులో ఉంచారు. సమయం గడిచిన యూరియా ఇవ్వక పోవడం తో రై తులు వారి వెంట తెచ్చుకున్న సద్ది అన్నాన్ని అక్కడే తిన్నారు. తరువాత ఒక్కో రైతుకు ఒక్క యూరియా బస్తా ఇవ్వగ రైతులు గొడవకు దిగారు దీనితో పోలీసు ల బందోబస్తు తో బస్తాలు పంపిణీ చేశారు. అందులో సగం మంది రైతులకు మాత్రమే యూరియా అందగా మిగిలిన వారు వేణుదిరిగారు. దింతో రైతులు మాట్లాడుతూ వానాకాలంలో సాగు చేసిన వారి పొలాలకు రెండో సారి వేయడానికి సరిపడా యూరియా లేకపోవడం తో వారి పొలాలు పంట దిగుబడి రాదని రైతులు ఆవేదన చెందారు. అలాగే దొంగతుర్తి గ్రామం లో జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ వద్ద రైతులకు యూరియా బస్తా పై అదనంగా డబ్బులు తీసుకుంటున్నారని రైతులు అన్నారు.



# యోగాను ఒలింపిక్స్‌లో చేర్చాలి

## - రాష్ట్ర యోగా అసోసియేషన్ చైర్మన్ రవీందర్ సింగ్

సూర్య కరీంనగర్




భారతీయ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీకైనా యోగాను ఒలింపిక్స్ చేర్చుటకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలంగాణ యోగా అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ కోరారు. ఈ మేరకు జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో జిల్లాస్థాయి సబ్ జూనియర్స్ మరియు జూనియర్స్ యోగా చాంపియన్షిప్ శనివారం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన రవీందర్ సింగ్ మాట్లాడుతూ దేశం నలుమూలల యోగాలో భాగస్వాములయ్యే వారు అధిక సంఖ్యలో ఉన్నారని వారి ప్రతిభను ప్రపంచ వేదికపై చాటేందుకు ఒలింపిక్స్ ప్రధానమైందన్నారు. ఒలంపిక్స్ లో యోగా చేర్చితే భారత్ కు ఎక్కువ స్వర్ణ పతకాలు వస్తాయన్నారు. జిల్లా యోగా అసోసియేషన్ విశేష కృషి ఫలితంగా రాష్ట్రస్థాయి పోటీల్లో ఎదురేలేదని ఈ సాంప్రదాయాన్ని ఈసారి జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు కొనసాగించాలన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి యోగా పోటీలు నిర్వహిస్తే జిల్లా యోగా అసోసియేషన్ పక్షాన పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందించనున్నట్లు వెల్లడించారు. జిల్లా యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు జాతీయస్థాయిలో పతకాలు సాధించేలా జిల్లా యోగా అసోసియేషన్ ప్రత్యేక కార్యచరణ చేపట్టినట్లు చెప్పారు. క్రీడాకారులు మారుతున్న పోటీ తత్వానికనుగుణంగా శిక్షణ పొందితే పతకాలు సాధించగలరు అన్నారు. అనంతరం విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు కన్న కృష్ణ జిల్లా క్రీడా సమాఖ్య కార్యదర్శి వేణుగోపాల్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.జనార్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి, కోచ్ లు వి.కిష్టయ్య, పి మల్లేశ్వరి, జి రామకృష్ణ, సాగర్, కే అశోక్, ఆనంద్ కిషోర్, ప్రశాంత్, కోటేశ్వర్ రావు , స్వరూప చారి, వాణి, సుష్మ శైలజ, ఆమని వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు పేదోడి కల.

## - కాంగ్రెస్ పార్టీ బరోసా ప్రజలతో మనం. - కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వము తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి

సూర్య చిగురుమామిడి.



చిగురుమామిడి మండల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముదిమనిక్యం, రామంచ, చిన్నముల్కనూర్ గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల జాతరలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ కుత్బొద్దిన్, వంటకాల సంపత్ రెడ్డి మండలం లోని అన్ని గ్రామాలకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, అంగన్వాడీలు,స్కూల్ కిచెన్ షెడ్లు, అదనపు భవనాలు, సీసీ రోడ్లు, గ్రామ మంచినీటి సౌకర్యానికి అవసరమైన మోటార్ బోర్ , గ్రామ పేద ప్రజలకు ఆరోగ్య పరమైన సహాయాలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎల్ఓసిలు పలు అభివృద్ధి పనులు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి సమీక్ష సమావేశాలు నిర్వహిస్తు ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బొడిగే పర్ష రాములు , ఎండి కుత్బుద్దీన్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయిని వేణుగోపాల్,ఉపాధ్యక్షులు , పచిమట్ల జగన్ ,అందే సురేష్ , మండల సోషల్ మీడియా కన్వీనర్ జిల్లల రమేష్,మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి, మహిళ నాయకురాలు పచ్చిమట్ల లక్ష్మి , మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దొబ్బల బిక్షపతి , గ్రామ శాఖ అధ్యక్షులు వంగ కనుకయ్య ,పీచు మల్లారెడ్డి, ఎలగందుల లక్ష్మణ్ , నరాల రాజయ్య , ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి ,వడియాల సుధాకర్ రెడ్డి , తేలు వెంకన్న,తాజా మాజీ ప్రతినిధులు , శ్రీ మూర్తి రమేష్, సాంబార్ బాబు, సిల లక్ష్మారెడ్డి ఏలేటి రవీందర్ రెడ్డి మండల సీనియర్ నాయకులు. ముస్కుల ప్రభాకర్ రెడ్డి , గజ్జల రాములు , బాలకృష్ణ చారి , కవ్వంపల్లి సంజీవ్, కతా తిరుపతి, బొమ్మగాని వేంకటేశ్వర్లు గౌడ్ బద్దం నారాయణారెడ్డి , ఒరుగుల ఐలయ్య , దొబ్బాల బాబు, మాతంగి రమేష్ , ఇరుకుల ఆనంద్ మల్లెల స్వామి , %చీూఖ×% మండల అధ్యక్షు లు పచ్చిమట్ల అజెయ్, నాయకులు పైడిపల్లి శ్రీనివాస్ గుడిసె ఓదెలు, జిల్లాల రాజిరెడ్డి, పర్శారాములు మల్లయ్య , ముదుగంటి మల్లారెడ్డి , బోయిని గణేష్ ,ఎండీ. రాసుల్ ,శ్రీరాముల చారి ,నాగరాజు,రాములు ,కొండ కనుకాయ్యా ,వెల్దంది వేణుగోపాల్,దిబ్బల తిరుపతి,పైసా లచ్చయ్య ,గుడిసె మల్లికార్జున్, ఆంజనేయులు, ముల శ్రీనివాస్,గట్టు శ్రీనివాస్,ౕపైసా సంజీవ్, అటుకుల సంపత్ రెడ్డి మునేటి జైపాల్ రెడ్డి , మర్రి శ్రీను,బొద్యల సతీశ్, పందిపెల్లి శ్రీను, మరెళ్ళ స్వామి, జంగం శేకర్, యండి.రజాక్ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 8న రాజకీయ పార్టీల నేతలతో సమావేశం

సూర్య, హుజురాబాద్

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఓటర్ల జాబితా చర్చించడానికి ఈనెల 8న హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ మండల అభివృద్ధి అధికారి తూర్పాటి సునీత అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాను శనివారం విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఈ జాబితా పై ఎలాంటి అభ్యంతరాలు ఉన్న వాటిని తెలియజేయాలని ఆమె కోరారు. సోమవారం జరగబోయే రాజకీయ పార్టీల నేతలతో జరిగే సమావేశంలో అభ్యంతరాలను, సూచనలను తెలియజేసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా అధికారులు చేసే ప్రయత్నాలకు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎంపిఓ సతీష్ కుమార్, సూపరిండెంట్ వేణు గోపాల్, పలువురు కార్యదర్శిలు పాల్గొన్నారు.

# ముగిసిన మండల స్థాయి క్రీడలు

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ మండల స్థాయిలో మూడు రోజుల పాటు జరిగిన ఎస్జీఎఫ్ క్రీడోత్సవాలు శనివారం ముగిశాయి. ఈనెల 3వ తేది ప్రారంభమైన ఈ క్రీడల్లో మొదటి రోజు అండర్ - 14, అండర్ - 17 విభాగంలో బాలికల, బాలురకు ఖోఖో పోటీలు జరిగాయి. 4వ తేదిన కబడ్డి అంశంలో పోటీలు నిర్వహించారు. చివరి రోజు శనివారం వాలీబాల్ అథ్లెటిక్స్ విభాగాల్లో బాల,బాలికలకు నిర్వహించి జిల్లా స్థాయి పోటీలకు వెళ్లే క్రీడాకారులను ఎంపిక చేశారు. క్రీడల ముగింపు సందర్భంగా హుజురాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధిక హాజరై క్రీడాకారులను అభినందించారు. హుజురాబాద్ క్రీడలకు పెట్టింది పేరని, ఆ పేరును నూతన క్రీడాకారులు నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ శోభారాణి, ఎస్జీఎఫ్ గౌరవ అధ్యక్షుడు సొల్లు సారయ్య, ఎస్జీఎఫ్ మండల అధ్యక్షులు చిరుత శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు విడపు శ్రీనివాస్, జి. చిరంజీవి, పి. ఈశ్వర్ రెడ్డి, పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# కవి అనిల్ కుమార్ కు కాళోజీ పురస్కారం

సూర్య కరీంనగర్



హైదారాబాద్ కు చెందిన త్రివర్ణ ఫౌండేషన్ వారు ప్రతి ఏటా అందిస్తున్న సాహిత్య పురస్కారాల్లో భాగంగా కాళోజీ నారాయణరావు పేరు మీద ప్రధానం చేయనున్న సాహిత్య పురస్కారాన్ని ఈ సారి కరీంనగర్‌కు చెందిన కవి,రచయిత కొత్త అనిల్ కుమార్ కు ఇవ్వనున్నట్లు త్రివర్ణ ఫౌండేషన్ కన్వీనర్ ,జానపద అకాడమీ, అధికార భాషా సంఘం, ఆంధ్రప్రదేశ్ పూర్వ అధ్యక్షులు పొట్లూరి హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు మూడు కవితా సంపుటాలు రచించిన కొత్త అనిల్ కుమార్ ప్రస్తుతం సాహితీ గౌతమి ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షు డిగా సాహితీ సేవలు అందిస్తున్నారు. వారికి ఈ పురస్కారం రావడం పట్ల నంది శ్రీనివాస్,గాజుల రవీందర్, దొమ్మటి శంకర్,కాందూరి వేంకటేశ్వర్లు, సాయిల్ల శ్రీనివాస్, సజ్జన కమలాకర్,శ్రీనివాస చారి, ఏ.శ్రీనివాస్ లు కవులు, కళాకారులు అభినందనలు తెలిపారు.

# ఎస్.ఆర్.ఆర్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జాతీయ పోషకాహార వారోత్సవం

సూర్య కరీంనగర్



ఎస్.ఆర్.ఆర్ గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటోనమస్ కళాశాలలో జాతీయ పోషకాహార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కల్వకుంట్ల రామకృష్ణ అధ్యక్షత వహిం చగా, వైస్ ప్రిన్సిపాల్ డా. నితిన్ పాతక్ ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. బిఎంఐ తనిఖీలు, పోషకాహార చార్టులు, వ్యాసరచన, బృంద చర్చ పోటీలు నిర్వహించగా, విద్యార్థులకు ఆరోగ్యకరమైన జీవన శైలి, సమతుల ఆహారం ప్రాముఖ్యతపై సూచనలు అందించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రామ కృష్ణ, డా. తిరుకోవెల శ్రీనివాస్, డా. సురేం దర్ రెడ్డి ప్రసంగించి ఆరోగ్యమే మహాభాగ్యం అని, సరైన ఆహారపు అల వాట్లు పెంపొందిం చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డా. రాధా కృష్ణ, డా. థయార్ హుస్సేన్, డా. పడాల తిరుపతి, డా. బుంగా తిరుపతి, స్వరూప రాణి, ఫుడ్ %డ% న్యూట్రిషన్ విభాగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆర్జీ-2 లో వార్షిక క్రీడలు...ప్రారంభించిన జిఎం

సూర్య, సెంటినరీకాలనీ



ఆర్జీ-2 డివిజన్ 8వ కాలనీ లోని అబ్దుల్ కలాం స్టేడియంలో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ %డ% గేమ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఇంటర్ డిపార్టుమెంటల్ వార్షిక క్రీడలు 2025-26 ను ఆర్జీ-2 జనరల్ మేనేజర్ %డ% డబ్ల్యూ పి ఎస్ %డ% జి ఎ ప్రెసిడెంట్ బండి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని, టాస్ వేసి అనంతరం వాలీబాల్ ఆడి క్రీడలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఎస్ఓటు జీఎం రాముడు, ఆర్జీ-2 అధికార ప్రతినిధి అరవింద్ రావు, ఐఈడి డిజిఎం మురళి కృష్ణ, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాధన్ కుమార్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్ , స్పోర్ట్స్ సూపర్వైజర్ నరెందర్ రెడ్డి, మైన్, డిపార్ట్మెంటల్ నుంచి క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం

సూర్య, హుజురాబాద్ రూరల్



హుజురాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో శనివారం వినాయక నిమజ్జన కార్యక్రమం భక్త సమాజాల వారు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పలు గ్రామాల్లో శుక్రవారం నిమజ్జనం జరిగినప్పటికి కొన్ని పెద్ద పెద్ద వినాయకులు మాత్రం శనివారం నిమజ్జనం చేశారు. పోతిరెడ్డి పేట గ్రామంలో బిసి కాలనీలో సోషల్ వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పది రోజులగా గణనాధుని పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చివరి రోజు వినాయకుని లడ్డు వేలం వేయగా 36 వేల 116 రూపాయలకు బొల్లవేణి రాజు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా బిసి నాయకులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ గణపతి ఉత్సవాల ద్వారా ప్రజల్లో ఐక్యత పెరుగుతుందని, భక్తి భావం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చందుపట్ల పరంధాములు, చందుపట్ల రాజమౌళి, మాజీ ఉప సర్పంచ్ చందుపట్ల రాజేందర్, బొల్లవేని పోచయ్య, కంకణాల పరశు రాములు, గాజుల హరీష్, గోలి రంగారెడ్డి, చాతిరి శరత్, అజయ్, చింత సారయ్య, మంతెన సురేందర్, రమేష్, శ్రీకాంత్, వెంకటేష్, శ్రీనివాస్, కిరణ్, కొంపెల్లి వాసుదేవ రెడ్డి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో మద్యం ప్రియులకు కిక్కిచ్చే గుడ్ న్యూస్

## -మైక్రో బ్రూవరీ యూనిట్ల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం -రామగుండం ఎక్సైజ్ సీఐ సిహెచ్.మంగమ్మ

**సూర్య-గోదావరిఖని:**
రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని మందుబాబులకు నిజంగా ఇది కిక్కిచ్చే గుడ్ న్యూస్ అని చెప్పుకోవచ్చు. తెలంగాణ ప్రభుత్వం ఆతిథ్య రంగంలో ఒక కొత్త విధానాన్ని ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. ఇన్స్టాంట్ కాఫీ తరహాలో అప్పటికప్పుడు తాజా బీరును తయారు చేసి అకడికకడే విక్రయించే యూనిట్లను మైక్రో బ్రూవరీ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతించింది. ఇకపై ఇక్కడి హెూటళ్లు, రెస్టారెంట్లలో అక్కడికక్కడే బీర్లను తయారు చేసి విక్రయించుకోవచ్చు. ఈ మైక్రో బ్రూవరీ యూనిట్ల ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ లైసెన్సులను జారీ చేయనుంది. ఈ మేరకు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆసక్తిగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియను ప్రారంభించింది. ఎక్సైజ్ శాఖ కరీంనగర్ డిప్యూటీ కమీషనర్ ఆదేశాల మేరకు రామగుండం కార్పొరేషన్ పరిధిలో మైక్రో



బ్రూవరీల (బీర్ల తయారీ) ఏర్పాటుకు ఆసక్తి కలిగిన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రామగుండం ఎక్సైజ్ సీఐ సిహెచ్.మంగమ్మ తెలిపారు. రూ.లక్ష చలానాతో పాటు ఎంబీ-1ఏ దరఖాస్తు ఫారం, స్వీయ ధ్రువీకరణ పత్రం (ఆధార్ లేదా పాన్ కార్డు), సంస్థ రిజిస్ట్రేషన్ ప్రతి, లైసెన్స్ ప్రతులను ఈనెల 25 లోపు కరీంనగర్ జిల్లా డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మాత్రమే మైక్రో బ్రూవరీల నిర్వహణకు అవకాశం ఉంది. ఇప్పటికే జిహెచ్ఎంసి పరిధిలో 18 మైక్రో బ్రూవరీలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఇప్పుడు ఈ సదుపాయాన్ని ఇతర మున్సిపల్ కార్పొరేషన్లకు కూడా విస్తరించాలని అబ్కారీ శాఖ తాజా నోటిఫికేషన్ ద్వారా నిర్ణయించింది. మైక్రో బ్రూవరీలను ఏర్పాటు చేయడానికి కనీసం 1,000 చదరపు మీటర్ల విస్తీర్ణం కలిగిన ప్రాంగణం అవసరం. ఈ యూనిట్లను హెూటళు ,, రెస్టారెంట్లు, 2బీ బార్లు, ఎలైట్ బార్లు, సీ1 క్లబ్, టీడీ1, టీడీ2 లాంటి లైసెన్స్ కలిగిన ప్రాంగణాల్లో ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ కొత్త విధానం ఆతిథ్య రంగానికి ఊతమివ్వడమే కాకుండా, పర్యాటకులను, స్థానిక వినియోగదారులను ఆకర్షించే అవకాశం ఉంది. ఈ నిర్ణయంతో ఈ రంగంలో మరిన్ని కొత్త ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలు ఏర్పడతాయని భావిస్తున్నారు.

# రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదు

## - బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ శంకర్

**సూర్య, సెంటినరీకాలనీ**



అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై కుట్రలు, కుతంత్రాలు పండుతుందని, వీటిని ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సహించే పరిస్థితులు లేవని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షులు తాటికొండ శంకర్ అన్నారు. కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఓటుకు నోటు కేసులో ఇరుక్కున్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మాదిరిగానే టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ను ఇరికించేందుకు పన్నుతున్న పన్నాగాలు ఫలించయని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తూ ముందుకు సాగుతూ దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు. గుండారం గ్రామ అభివృద్ధిలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ముద్ర స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇందుకు నిలువెత్తు నిదర్శనమే.. గుండారం రిజర్వాయర్కు రహదారి సౌకర్యం, బతుకమ్మ వినాయక ఘాట్ల నిర్మాణం, రైతు వేదిక కమ్యూనిటీ హాల్ లో నిర్మాణాలు, జూనియర్ కళాశాల భవన నిర్మాణం, హనుమాన్ ఆలయ నిర్మాణానికి సహకారంతో పాటు గ్రామంలో సిమెంట్ రోడ్ల నిర్మాణాలు ఇతరత్రా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. గతంలో మంచి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లకు పైగా అధికారంలో ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలో గ్రామీణాల్లో అభివృద్ధి అంతంతమాత్రంగానే ఉండేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు గత పాలనకు ఎన్నో రేట్లు అధికంగా చేపట్టడం జరిగిందన్నారు. ఎక్కడైనా ఎప్పుడైనా గత ప్రభుత్వ పాలనకు తమ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి పై చర్చకు సంసిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, మాజీ ఎంపీపీ రాచకొండ లక్ష్మీ రవి, వైస్ ఎంపీపీలు ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, కొట్టే భూమయ్య, గ్రామ శాఖ టిఆర్ఎస్ అధ్యక్షుడు దండే కిషన్, మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మి మల్లు, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గాదె అనురాధ సదయ్య, మాజీ ఉపసర్పంచులు పోలుదాసరి సాయికుమార్, జాబు సతీష్, నాయకులు తోట వీరయ్య, బోయిని బాలకృష్ణ, రాచకొండ చంద్రమౌళి, , తోట రాజ్ కుమార్, లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి లో 25 టన్నుల యూరియా పంపిణీ

**సూర్య, సెంటినరీకాలనీ**

రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని వెంకటేశ్వర ఫర్టిలైజర్ షాప్ లో 10 టన్నులు, కల్వచెర్ల డిసిఎంఎస్ దుకాణంలో 115 టన్నుల యూరియా ను శనివారం పంపిణీ చేశారు. యూరియా కొరత నేపథ్యంలో మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్, ఏఈఓ గుడికందుల అరవింద్ ఆధ్వర్యంలో వీటిని పంపిణీ చేశారు. ఎలాంటి గొడవలు జరగకుండా ముందస్తుగా పోలీసులు పహారా నిర్వహించారు. త్వరలో సుందిళ్ల డిసిఎంఎస్ దుకాణం లోనికి 20 టన్నులు, లద్నాపూర్ డిసిఎంఎస్ దుకాణం లోనికి 15 టన్నుల యూరియా రానున్నట్లు మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు.



# కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.

## - ఐఎఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్

**సూర్య, సెంటినరీకాలనీ**

సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్( ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే ఐఎఫ్ టి యు రాష్ట్ర సదస్సును విజయ వంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడ ుతూ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ ప్రైవేటు విభాగాల్లో ప్రధానంగా సింగరేణి, ఎన్ టీ పీ సీ, ఆర్.ఎఫ్.సి.ఎల్, గ్రామ పంచాయతీ, మున్సిపల్, ప్రభుత్వ హాస్పిటల్ ఇతర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ కార్మికులతో పాటు స్కీం వర్కర్స్ అనేక సమస్యలు ఎదుర్కొంటు న్నారని అన్నారు. వేతనాలు, ఉద్యోగ భద్రత, పని గంటల భారం, పని స్థలాల్లో రక్షణ. తదితర సమస్యల పరిష్కారానికి హైదరాబాదులో జరిగే ఐఎఫ్టీయు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరించిన వారిలో డివిజన్ అధ్యక్షురాలు కుందారపు శారద, డివిజన్ ఉపాధ్యక్షురాలు రామగిరి మదనమ్మ ,డివిజన్ కార్యదర్శి ఈ.మేరీ, వనమాల, డివిజన్ నాయకులు ములకల లింగయ్య, ఎం లక్ష్మి, మల్లేశ్వరి, సుజాత, పొన్నగంటి రాములు, కే బాబు, జె అనసూర్య, మండల మణెమ్మ ,దుర్గం లక్ష్మి ,భాగ్యలక్ష్మి, సరూప, లత, రాజమణి, రమేష్, జి వినోద్, ఎలకలపల్లి శ్రీనివాస్, పవన్, సంజీవ్, జి సామి, అక్కపాక రాయమల్లు, గుడిసెల కొమరమ్మ ,రజిత, లింగయ్య, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# కమాన్ పూర్ ఎంపీటీసీ ఓటర్ లిస్ట్ డ్రాఫ్ట్ పబ్లికేషన్

**సూర్య, సెంటినరీకాలనీ**

కమాన్ పూర్ మండల ఎంపీటీసీ ఓటర్ లిస్ట్, పోలింగ్ లిస్ట్ ల వివరాల డ్రాఫ్ట్ నోటిఫికేషన్ శనివారం ఎంపీడీవో గంగాల లలిత, ఎంపీవో మారుతీ లు పబ్లికేషన్ చేశారు. గుండారం ఎంపిటిసి కింద గుండారం, పేరపల్లి, గొల్లపల్లి 7 పోలింగ్ స్టేషన్ లు 3906 ఓట్లు, జూలపల్లి-1 కింద 3 పోలింగ్ స్టేషన్ లు 1740 ఓట్లు, జూలపల్లి-2 కింద 3 పోలింగ్ స్టేషన్ లు 3766 ఓట్లు, కమాన్ పూర్-2 లో కమాన్ పూర్, సిద్దిపల్లి లో 5 పోలింగ్ స్టేషన్ లు 3393 ఓట్లు, పెంచికల్ పేట లో నాగారం, పెంచికల్ పేట కింద 6 పోలింగ్ స్టేషన్లు 3332 ఓట్లు, రొంపికుంటలో 4 పోలింగ్ స్టేషన్ లు 2301 ఓట్లు ఉన్నాయి. కమాన్ పూర్ మండలం మొత్తంలో 7 ఎంపీటీసీ స్థానాలకు 34 పోలింగ్ స్టేషన్ లు, 20145 ఓట్లు ఉన్నాయి.



# ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలు

## - ఖమ్మంపల్లిలో ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

## - ముత్తారం తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలో ప్రభుత్వ భూములను అక్ర మంగా ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ముత్తా రం తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు. ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో (617) సర్వే నెంబర్ లో కొంతమంది ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని స్వాధీనం చేసుకున్నట్లు తమకు ఖమ్మంపల్లి గ్రామానికి చెందినవారు ఫిర్యా దు చేశారని. ఆ భూమిలో శనివారం రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సిబ్బందితో కలిసి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయించామని తహసిల్దార్ తెలిపారు. ఎవరైనా గ్రామంలో ప్రభుత్వ భూములు పట్టాలు లేకుండా, అనుమతి పత్రాలు లేకుండా ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని తహసిల్దార్ హెచ్చరించారు.

# సింగరేణి లో "అధికారుల పోస్టు" ల భర్తీకి ఎదురుచూపులు...!

**సూర్య, సెంటినరీకాలనీ**

సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న "అధికారుల పోస్టు" ల భర్తీలకు అర్హులైన అధికారులు ఎదురుచూస్తున్నారు. మణుగూరు పికె ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ ఎస్టేట్ జిఎం గా పదోన్నతి పొంది బదిలీ అయ్యారు. ఆర్జీ-1 డివిజన్ ఎస్వోటు జీఎం పోస్టు, భూపాలపల్లి ఎస్వోటు జీఎం పోస్టు, బెల్లంపల్లి క్వాలిటీ జీఎం పోస్టు, మణుగూరు ఎస్ఎంఎస్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పోస్టు తో పాటు బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్, ఆర్జీ-1, ఆర్జీ-2 ఏరియా ఇంజనీర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిసింది. దీనికి తోడు పలు డివిజన్ లలో పర్సనల్ అధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అండర్ గ్రౌండ్ నుండి డిప్యూటీ మేనేజర్ పదోన్నతికి 150 మంది అధికారులు ఎదురుచూస్తున్నట్లుగా సమాచారం. వీటన్నింటిపై సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్ దృష్టి సారించి భర్తీ చేస్తారని అధికారులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

# స్వయం సహాయక సభ్యులను ఓపెన్ స్కూల్లో చేర్చాలి

## - అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**సూర్య కరీంనగర్**



స్వయం సహాయక సంఘాల్లో పదవ తరగతి ఇంటర్ ఫెయిల్ అయిన సభ్యులం దరినీ తెలంగాణ ఓపెన్ స్కూల్లో చేర్పించాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు.మెప్మా, డి ఆర్ డి ఓ అధికారులు, సిబ్బందితో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, ఉల్లాస్ రిజిస్ట్రేషన్ల పై శనివారం కలెక్టరేట్ లోని అడిషనల్ కలెక్టర్ చాంబర్లో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ సొసైటీ లో రిజిస్ట్రేషన్ ల గడువు ముంగియకముందే సభ్యురాళ్లం దర్నీ మీ సేవ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించి ఓపెన్ స్కూల్లో చేర్పించాలని ఆదేశించారు. ఆదివారం సాయంత్రంలోగా అర్హత ఉన్న ప్రతి సభ్యురాలు చేత రిజిస్ట్రేషన్ చేయించాలని అన్నారు. స్వయం సహాయక సంఘాల్లో ప్రతి మహిళ అక్షర జ్ఞానం కలిగి ఉండాలన్న ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీధర్, మెప్మా పీడీ సరూప రాణి, డిపిఎమ్ లు, సి ఓ లు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నిక అయిన కోరా జాన్సన్ ఏ.ఎన్.సి ఉపాధ్యాయులు

**సూర్య కరీంనగర్**




సెప్టెంబర్ 5 వ తేధిన సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన రోజును పురస్కరించుకొని నగరంలోని కోరా స్కూల్ కి చెంధిన ఎండీ గౌసోద్దీన్, రమేష్,ప్రసూన జాన్సన్ గ్లోబల్ కి చెందిన కవిత ,అశోక్, ఎ.ఎన్.సి. కి చెందిన పావని,సౌమ్యా రాణి లకీ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ట్రస్మా అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయు లుగా బహుమతిని అందుకున్నారు.ఈ సందర్భంగా పాటశాల చైర్మన్ కరస్పాండెంట్ మహిపాల్రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడి అవార్డు అందుకున్నా ఉపాధ్యాయులకి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా హరికృష్ణ సంతోష్ రెడ్డి గార్లు మాట్లాడుతూ అన్నీ వృత్తుల్లోకంటె ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని విద్యార్థుల భావి భవిష్యత్తుకు పునాధి వేసే వారు ఉపాధ్యాయులని ఈ సంధర్భంగా పేర్కొన్నారు.

# రైతులకు యూరియా సక్రమంగా సరఫరా చేసేలా చర్యలు

**- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఫోన్ చేసిన ఎమ్మెల్యే**

**- పిఏసిఎస్ ల ద్వారా రైతులందరికీ యూరియా అందిస్తాం**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి నియోజకవర్గం లో మరియు జిల్లాలోని రైతులకు సరిపడా యూరియా సక్రమంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. పెద్దపల్లి క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో ఎమ్మెల్యే విజయరమణా రావు శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో, పెద్దపల్లి నియోజకవర్గంలో రైతులకు సరఫరా చేసిన యూరియా, ప్రస్తుతం ఉన్న నిల్వల వివరాలను ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరింత యూరియా దిగుమతి అవుతుందని, రైతులు ఆందోళన చెందవద్దని కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో యూరియా నిల్వలపై ఎప్పటికపుడు సమీక్షిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని ఆదేశించారు. కొందరు ప్రతిపక్ష నాయకుల కుట్రలతో యూరియాపై లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని, అధికారులు అప్రమత్తంగా ఉండి రైతులకు యూరియా అందేలా చూడాలన్నారు. ప్రైవేట్ డీలర్ల వద్ద నిల్వలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ రైతులకు సరఫరా చేసేలా అధికారులు కష్టపడి పనిచేయాలని పేర్కొన్నారు. కేంద్రం నుండి అందాల్సిన సమయంలో సరిపడా యూరియా జిల్లాకు దిగుమతి కాకున్నా పెద్దపల్లి నియోజకవర్గంలో ముందస్తు చర్యలతో యూరియా ఇబ్బందులు ఎక్కువగా లేకుండా నియంత్రించామని తెలిపారు. రైతుల అవసరాల మేరకు యూరియాను అందుబాటులో ఉంచింది పెద్దపల్లి నియోజక వర్గంలో యూరియా కొరత లేకుండా చూస్తానని, రైతులు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే కోరారు. అధికారులు ఆదిశగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఎమ్మెల్యే విజయరమణా రావు ఫోన్ చేసి యూరియా అవసరాలను వివరించారు. పెద్దపల్లిలో తక్షణమే మరింత ఎక్కువగా యూరియా సరఫరా చేయాలని కోరగా స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంటనే యూరియా పంపిణీ చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, పెద్దపల్లి ఏడీఏ శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అరిగోస పడుతున్న రైతులు

**- ఆర్ఎఫ్‌సీఎల్ మరమ్మతులను దగ్గరుండి చేపించాలి - బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి**

**సూర్య-గోదావరిఖని:**



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతులు అరిగోస పడుతున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఇక్కడి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతకు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కారణమని, యూరియా కోసం రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే, రాష్ట్రానికి యూరియా అందించే రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) లో ఏర్పడిన సాంకేతిక లోపాల మరమ్మత్తులను అడ్డుకుంటుంది ఎవరని ప్రశ్నించారు. రైతులు చనిపోయినా తనకేమి అవసరం లేదన్నట్టుగా వ్యవహరించడం పట్ల హరీష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఆర్ఎఫ్‌సీఎల్ ఉద్యోగాల కుంభకోణం లో మోసపోయిన బాధితులకు ఎంతమందికి డబ్బులు ఇప్పించారని, లోపాయికారి ఒప్పందం ఏమైనా చేసుకున్నారా అని ప్రశ్నించారు. ఆర్ఎఫ్‌సీఎల్ ప్లాంట్ ప్రారంభం నుండి అమోనియా లీకేజీతో స్థానిక గ్రామాల ప్రజలు వాంతులు, విరోచనలతో ఇబ్బందులు పడుతున్నారని, గత 25 రోజులుగా మరమ్మతులు చేపడుతున్నారని, స్థానిక ఎమ్మెల్యే వెంటనే అక్కడికి వెళ్లి అధికారులపై ఒత్తిడి తెచ్చి మరమ్మతులు తొందరగా పూర్తయ్యేలా చూడాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతులకు సాగునీరు అందిస్తామని, పింఛన్లు పెంచి ఇస్తామని, మహిళలకు రూ.2500 ఇస్తామని చెప్పి అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తూ వస్తోందని అన్నారు. రామగుండం కార్పొరేషన్ కమిషనర్ ఇటీవల అనధికార ఫ్లెక్సీలను పెట్టవద్దని ప్రకటన విడుదల చేశారని, కానీ గణేష్ నిమజ్జనం సమయంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో అధికార పార్టీకి చెందిన ఫ్లెక్సీలు పెట్టడం వెనక అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కేవలం ప్రతిపక్ష పార్టీల నాయకులకు మాత్రమే నిబంధనలు ఉంటాయా.. అధికార పార్టీ వారికి నిబంధనలు వర్తించవా అని ప్రశ్నించారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్, కోఆప్షన్ మెంబర్ తస్లీమ్ భాను-జాహీద్ పాషా, మాజీ కౌన్సిలర్ కృష్ణస్వామి, బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి, మడిశెట్టి రవీందర్, కొండ సురేష్, అనుముల కళావతి, పరశ స్వాతి, పొన్నం రాజన్న, బోట్ల పోషం, అల్లి గణేష్, కడమండ్ల శ్రీహరి, పొన్నం రాజయ్య, నడిపల్లి సాయి, ఉదయ్, ఎండి. అతహరుద్దీన్, దువసి కార్తీక్, ప్రదీప్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, యువరాజ్ నేత, శ్రీకర్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ బండి సంజయ్ చిత్రపటాలకు పాలభిషేకం..

**సూర్య రామడుగు**



భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ పేద, రైతు, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకోవడం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ల చిత్రపటానికి పాలభిషేకం చేశారు . జిఎస్టిరేట్లను తగ్గించిన దేశ నరేంద్ర మోడీ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ లకు ధ్యవాదములు తెలియజేశారు. అలాగే జీఎస్టీ రేట్లును తగించడం పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల్ జనరల్ సెక్రెటరీ పురెళ్ల శ్రీకాంత్ గౌడ్, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఏడవెల్లి రామ్, శక్తి కేంద్ర ఇంచార్జ్ కట్ట రవీందర్, ఐటీ సెల్ మండల కన్వీనర్ మాడిశెట్టి జయంత్, బీజేవైఎం మండల జనరల్ సెక్రెటరీ ఎడవెల్లి లక్ష్మణ్, దళిత మోర్చా మండల అధ్యక్షులు సంటి జితేందర్, ఓబిసి మోర్చా మండల్ జనరల్ సెక్రెటరీ వడ్లూరి రాజేందర్, బూత్ అధ్యక్షులు ఉత్తం కనకరాజు, నాగి లచ్చయ్య, సీనియర్ నాయకులు జిత్తవేని అంజిబాబు, బోయినీ వెంకటేశం, మడిశెట్టి శ్రీనివాస్, రాజు, మేదారం శ్రీనివాస్, మాడిశెట్టి శ్రీ సాయి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లో 42 మంది ఈఅండ్ఏం అధికారుల బదిలీలు

**సూర్య, సెంటినరీకాలనీ**



సింగరేణి సంస్థలో 42 మంది ఈఅండ్ఏం అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేశారు. ఐదుగురు ఎజిఎంలు, ఏడుగురు డిజిఎంలు, 19 మంది ఎస్ఈలు, 10 మంది డివైఎస్ఈ లు, ఆరుగురు ఈఈ లు, ఇద్దరు జెఈ లు మొత్తం 42 మంది ఈఅండ్ఏం అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.

# గణేష్ నిమజ్జనంలో అపశృతి

**-గోదావరి నదిలో పడి రాజేష్ అనే యువకుడు గల్లంతు**

**సూర్య-గోదావరిఖని:**



ఇక్కడి గోదావరి నది సమీపంలో ఏర్పాటుచేసిన వినాయకుడి నిమజ్జనో త్సవంలో శనివారం ఉదయం అపశృతి చోటుచేసుకుంది. రామగుండం పట్టణం అక్బర్ నగర్ కు చెందిన ఎన్.రాజేష్ యాదవ్ అనే యువకుడు వినాయకుడిని నిమజ్జనం చేసే క్రమంలో నిద్రమత్తులో గోదావరి నదిలో పడినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే అక్బర్ నగర్ కు చెందిన వినాయ కుడి ని నిమజ్జనం చేసేందుకు శనివారం తెల్లవారుజామున 5 గంటలకు ఇక్కడ గోదావరి నది వంతెన సమీపానికి చేరుకున్నారు. అప్పటికే వాహనంలో నిద్రపోయి ఉన్నా రాజేష్ ముఖంపై నీళ్లు చల్లి లేపగా, నిద్ర మత్తులో ఉన్న రాజేష్ వాహనం నుండి బయటికి వస్తూ ఒక కాలును గణేశున్నీ నిమజ్జనం చేసేందుకు ఏర్పాటుచేసిన ప్లాట్ ఫామ్ పై పెట్టి మరో కాలును గోదావరి నదిలోకి వేయడంతో నదిలో పడిపోయినట్లు అక్కడ ఉన్నవారు చెపుతున్నారు. అయితే వెంటనే సహాయక చర్యలు చేపట్టడంలో అధికారులు విఫలం కావడంతో సాయంత్రం వరకు కూడా రాజేష్ ఆచూకీ లభించలేదు. గణనాథులకు నిమజ్జనం చేసే స్థలం నుండి కింది భాగంలో ఉండాల్సిన గజ ఈతగాళ్లు నది వంతెనపై భాగంలో ఉండడంతో నదిలో పడిన ఆ యువకుడ్ని కాపాడలేకపోయారు. నది సమీపంలో ఉన్న బోట్లను సిద్ధం చేయాల్సి ఉండగా, డీజిల్ లేక పోవడం వల్ల ఆ బోట్లను సహాయక చర్యలు అందించలేకపోయాయి. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి ఘటనస్థలానికి చేరుకుని వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ అక్బర్ నగర్ కాలనీవాసులతో కలిసి రోడ్డుపై బైఠాయించారు. గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ఇచ్చిన హామీ మేరకు ఆందోళనను విరమించి వెంటనే రాజేష్ ఆచూకీ కనుగొనాలని హరి డిమాండ్ చేశారు.

# గణేష్ లడ్డూ ప్రసాదం వేలం పాట

**- వేలం పాటలో ఆసక్తి కనబరిచిన భక్తులు**

**సూర్య గంగాధర**



గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలోని అవిజ్ఞ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిష్టించిన గణపతి చేతిలో పదకొండు రోజుల పాటు పూజలు అందుకున్న లడ్డు ప్రసాదాన్ని వేలం పాటలో చేజిక్కించుకునేందుకు భక్తులు ఆసక్తి కనబరిచారు. గ్రామంలోని యువకులు వేలం పాటలో అధిక సంఖ్యలో పాల్గొని పోటా పోటీగా వేలాన్ని పెంచుతూ ఉత్సాహాన్ని కనబరిచారు. గంగాధర గ్రామానికి చెందిన సంతోషి - రవీంద్రనాథ్ టాగూర్ దంపతులు 22వేల 5 వందల రూపాయలకు చేజిక్కించుకున్నారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ టాగూర్ ఆయన కుమారుడు ఉద్భవ్ టాగూర్, సాయిచరణ్ టాగూర్ ను అవిజ్ఞ యూత్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో సన్మానించారు.

# మహా అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో ఎస్సీ కాలనీ నందు వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి పాల్గొన్నారు. ఆయనకు కమిటీ సభ్యులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటి సభ్యులు మాట్లాడుతూ ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విఘ్నేశ్వరుని శోభాయాత్ర, నిమజ్జనోత్సవానికి పటిష్ఠ బందోబస్తు

**- కమిషనరేట్ పరిధిలో 4,858 గణనాథులు - సీసీ కెమెరాల పర్యవేక్షణలో శోభాయాత్ర, నిమజ్జనోత్సవం**

**-రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ**

**సూర్య-గోదావరిఖని:**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గణ నాథుడి మహా నిమజ్జనోత్సవానికి సర్వం సిద్ధమైంది. ఇక్కడి పవిత్ర గోదావరి నదిలో లంబోద రుడిని గంగమ్మ ఒడికి చేర్చేందుకు అన్ని ఏర్పా ట్లు చేశారు. విఘ్నేశ్వరుని శోభాయాత్ర, నిమజ్జనోత్సవం సందర్భంగా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. ఈ మేరకు గురువారం మంచిర్యాల జిల్లా తాండూర్ పెద్ద చెరువు వద్ద, మంచిర్యాల పట్టణం లో నిమజ్జన శోభా యాత్ర జరిగే రూట్, గోదావరిఖని పట్టణ సమీపంలోని గోదావరి నది వంతెన వద్ద నిమజ్జనం పాయింట్ ను సీపీ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఇతర పోలీసు, ప్రభుత్వ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝూ మాట్లాడ ుతూ మంచిర్యాల జోన్ పరిధిలో వినాయక నిమజ్జనం, శోభయాత్ర బందోబస్తు కోసం ముగ్గురు ఏసీపీలు, 11 మంది సిఐలు ఆర్ఐలు, 28 మంది ఎస్ఐ, ఆర్ఎస్ఐ స్థాయి అధికారులు, ఇతర పోలీసులు 175 మంది, 65 మంది హెూంగార్డ్స్, 30 మంది ఏఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది, 40 మంది ట్రాఫిక్, ఎన్ఎస్ఎస్, ఎన్ సిసి క్యాడెట్లు విధులు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. అదేవిధంగా పెద్దపల్లి జోన్ పరిధిలో ముగ్గురు ఏసీపీలు, 8 మంది సీఐ, ఆర్ఐ లు, 24 మంది ఎస్సై, ఆర్ఎస్ఐ లు, ఏఎస్ఐ ఆ క్రింది స్థాయి పోలీసులు180 మంది, హెూంగార్డ్స్ 32 మంది, ఏఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది 30 మంది, ట్రాఫిక్ సిబ్బంది, ఎన్ఎస్ఎస్, ఎన్ సిసి క్యాడెట్లు 40 మంది, సింగరేణి సెక్యూరిటీ వంద మందితో పటిష్టమైన బందో బస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలి పారు. మంచిర్యాల జోన్ పరిధిలో 2334, పెద్దపల్లి జోన్ పరిధిలో 2524 మొత్తం 4,858 వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిం దని చెప్పారు. కమిషనరేట్ పరిధిలో వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం 47 పాయింట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, మంచిర్యాల జోన్ లో ఎక్కువ విగ్రహాలు రాయపట్నం బ్రిడ్జి గూడెం, గోదావరి పుష్కర ఘాట్, లక్షెట్ పేట, గౌతమేశ్వర టెంపుల్ మంచిర్యాల, ఇంటెక్ వెల్ సీతారాంపల్లి, ఇందారం, గోదావరి బ్రిడ్జి, పెద్ద చెరువు చెన్నూర్, పోచమ్మ చెరువు బెల్లంపల్లి వద్ద నిమజ్జోత్సవానికి ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని చెప్పారు. అదేవిదంగా పెద్దపల్లి జోన్ లో గోదావరిఖని పట్టణానికి సమీపంలోని గోదావరి బ్రిడ్జ్, మంథని లో గోదావరి నది వద్ద, పెద్దపల్లి లో ఎల్లమ్మ చెరువు మినీ ట్యాంక్ బండ్, సుల్తానాబాద్ చేరువు లలో గణనాథుల నిమజ్జనానికి పట్టిష్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టినట్లు సీపీ వివరించారు. పోలీసు పికెట్లు, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మత్తు, ఫ్లడ్ లైట్లు, క్రేన్లు, ఫ్లాట్ ఫామ్స్, మంచినీటి వసతి ఏర్పాటు చేశామని, నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్ల అందుబాటులో ఉంటారని తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంచ్ఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేపట్టడం జరిగిందని, అన్ని ప్రాంతాలలో గణేష్ నిమజ్జన ఊరేగింపు ఉంటుందని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని, చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవ రాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమ జ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, ఇందుకోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సీపీ వెంట మంచిర్యాల డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, జైపూర్ ఏసిపి ఏ.వెంకటేశ్వర్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ ఉన్నారు.

## విద్యోదయ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**సూర్య జమ్మికుంట**
జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినమైన సెప్టెంబర్ ఐదున దేశవ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటు న్నారు ఇందులో భాగంగా విద్యోదయ పాఠశాలలో విద్యార్థులు స్వపరి పాలన దినోత్సవం జరుపుకున్నారు ఉపాధ్యాయులుగా మారి బోధన చేశారు ఈ సందర్భంగా పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ ఏబూసి ఆర్యన్ కౌశిక్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ స్ఫూర్తితో జరుగుతున్న ఉపాధ్యాయ దినోత్సవం లో తమ పాఠశాల విద్యార్థులు తమలోని బోధన నైపుణ్యాన్ని చక్కగా ప్రదర్శించారని ఉత్తమ బోధనలు అందించిన వారికి బహుమతి ప్రధానం చేశారు కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఏ బూసి మహాలక్ష్మి ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయుడుగా గుర్రాల సుధాకర్..

**సూర్య మెట్‌పల్లి:-**
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో పట్టణానికి చెందిన గుర్రాల సుధాకర్ ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డును అందుకున్నారు. మల్లాపూర్ మండలం ఫ్యాక్టరీ చిట్టాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో స్కూల్ అసిస్టెంట్, గణిత శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గుర్రాల సుధాకర్ కు మండల వనరుల కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాధికారి కే. దామోదర్ రెడ్డి సన్మానించి అవార్డును అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా సుధాకర్ అవార్డును అందుకోవడం పట్ల మెట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల 1992, 1993 పదవతరగతి విద్యార్థులు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతూ. సంబరాలు జరుపుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీ గె(పి)లుపు ధీమా.

**- మరో సారి కాగ్రెస్. దే గెలుపు - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి భరోసా.**

**సూర్య చిగురుమామిడి**
చిగురుమామిడి మండల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందుర్తీ,ఒగ్లపుర్, గునుకులపల్లే గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతరలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపుల నరేందర్, ఎంద్రా అనిల్, కూన బాలయ్య ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు అంగన్వాడీలు స్కూల్ కిచెన్ షెడ్లు అదనపు భవనాలు, సీసీ రోడ్లు గ్రామ మంచినీటి సౌకర్యానికి అవసరమైన మోటార్ బోర్ , గ్రామ పేద ప్రజలకు ఆరోగ్య పరమైన సహాయాలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎల్ఓసిలు పలు అభివృద్ధి పనులు మరియు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్న క్రమములో రాబోయే స్థానిక ఎలక్ష న్లలో ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎలక్షన్లు కావచ్చు, సర్పంచి ఎలక్షన్లే కావచ్చు, గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని, స్థానిక ఎన్నికల్లో బి.ఆర్.ఎస్, బిజెపి పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలు ఒక తాటికి రావాలని, మన కాంగ్రెస్ ప్రభుత్వము చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్వలేక మన కాంగ్రెస్ పార్టీని ఇబ్బందుల పాలు చేస్తున్న వాళ్లకు గుణపాఠం చెప్పాలని మరోసారి మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బొడిగే పర్ష రాములు , ఎండి కుత్బుద్దీన్, మండల ఉపాధ్యక్షులు ,అందే సురేష్ , టాకుర్ నరేందర్ సింగ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణుగోపాల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అందే మేకల పర్షరాములు ,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి షాబోద్దీన్, , మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి, మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దొబ్బల బిక్షపతి , గ్రామ శాఖ అధ్యక్షులు వంగ కనుకయ్య , వంటకాల సంపత్ రెడ్డి, పీచు మల్లారెడ్డి, ఎలగందుల లక్ష్మణ్ , రాజయ్య ,తాజా మాజీ ప్రతినిధులు ,పుల్లురి రాజు ,మండల సీనియర్ నాయకులు. గజ్జల రాములు ,వెంకన్న బాలకృష్ణ చారి , కవ్వంపల్లి సంజీవ్, కతా తిరుపతి, అందే బాబు , డా.రాజేందర్ , బద్దం నారాయణారెడ్డి , గడ్డం శ్రీనివాస్ రెడ్డి బద్దం రాజిరెడ్డి , బాల్ రెడ్డి ,జగ్గారెడ్డి ,కమలాకర్ రెడ్డి వెన్నం రాజిరెడ్డి , విష్ణుచారి ,అందే సదనాథం ,మండల యువజన నాయకులు జిల్లెల్ల రమేష్ , బోయిని ప్రశాంత్, కవ్వంపేల్లి శ్రీనివాస్ ,ప్రకాష్ ,కార్తిక్ ,రంజిత్ , రామ్ ,లింగమూర్తి. బోగ్గుట్ట లింగమూర్తి , మంద లక్ష్మణ్ ,బొడ్డు ప్రశాంత్ , రాజమల్లు, బోడిగే మోహన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## గణేష్ నిమజ్జనంకు సర్వం సిద్ధం

**- నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి**

**- ఎస్ఐ తిరుపతి**

**సూర్య, వీణవంక:**
ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలని వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. గురువారం పరిసర ప్రాంతాలను సందర్శించి నిమజ్జనం కొరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం వీణవంక మండల కేంద్రంలోని చెక్ చెక్ డ్యామ్‌ను సందర్శించి పనులను పరిశీలించారు. మండలంలోని ఉన్నటువంటి ఆయా గ్రామాల చెరువులను పరిశీలించి తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం ప్రశాంతమైన వాతావం ణంలో జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని, ఏమైనా ఇబ్బంది కలిగిన ట్లయితే తమకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు. వినాయక మండపాలు నిమజ్జనానికి వెళ్లే రహదారిలో విద్యుత్తు, రోడ్లు సరిగా చూసు కొని నిమజ్జనం చేసుకోగలరని అనే పలు సూచనలు అందించారు. నిమ జ్జనం ప్రదేశాలలో తగిన ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో పంచాయతి కార్యదర్శి, ఎంపిఓ, పోలీస్ సిబ్బందిపాల్గొన్నారు.

## రద్దు బదులు వివాదం పై విచారణ

**సూర్య ఎలిగేడు**
ఎలిగేడు గ్రామ పంచాయతీ భూ వివాదం రద్దు బదులు పై, అదే గ్రామానికి చెందిన సాదుల పాపయ్య పూర్వికులు ఇచ్చిన రద్దు బదులు పిర్యాదు పై గురువారం డి ఎల్ పి వో వేణు గోపాల్ విచారణ జరిపారు.భూమికి సంబందించిన గ్రామ పంచాయతీ కి రికార్డ్ లను పరిశీలించారు. ఆయన తో ఎం వో వో కిరణ్ పంచాయతీ కార్యదర్శి అంజలి లు ఉన్నారు.

## విద్యార్థులను ఆదర్శ వంతులుగా తీర్చిదిద్దేది గురువులు

**సూర్య, రాయికల్**
రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ గ్రీన్ వుడ్ పాఠశాలలో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా 10 వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా పనిచేసి, స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి మాట్లాడుతూ గురువు అంటే మార్గదర్శి, నిపుణుడు, ఉపాధ్యాయుడు అర్థం అని,విద్యార్థి జీవితంలో ఒక ఆదర్శ వ్యక్తి, స్ఫూర్తిదాయకమైన వ్యక్తి,మన జీవితంలో గురువు అని అన్నారు.జ్ఞానాన్ని అందించడమే కాకుండా,అజ్ఞానాన్ని తొలగించి,సరైన మార్గంలో నడిపించేది. గురువులనీ, మార్గదర్శకత్వం,విలువల పట్ల అవగాహన,నైపుణ్యాల అభివృద్ధికి సహాయపడుతుందనీ,వ్యక్తిగత ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కాకర శ్రీనివాస్ రెడ్డి,అనిత, యజ్ఞశ్రీ, రాజేష్, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

## తహశీల్దార్ ను కలిసిన బొంతుపల్లి వాసులు

**సూర్య, వీణవంక**
ఇటీవల వీణవంకకు బదిలీ పై వచ్చిన జోగినిపల్లి అనుపమ రావును గురువారం మాజీ ఉప సర్పంచ్ చదువు జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలోని భూ సమస్యలు భూ భారతీలో వచ్చిన దరఖాస్తుల పై త్వరితగతిగా నిర్ణయాలు తీసుకుంటూ రైతుల పట్ల సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని తహశీల్దార్ ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బావు రాయమల్లు, ఎండి. సలీం, పొన్నాల లక్ష్మణ్, బావు నాగయ్య తదితరులు ఉన్నారు.

## హైమాక్స్ లైట్స్ పనులు ప్రారంభం

**సూర్య, జమ్మికుంట రూరల్**
గ్రామాల్లో మరింత అభివృద్ధి చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. జమ్మికుంట మండల%శీ%లోని మాచనపల్లి గ్రామంలో రెండు ప్రధాన కూడళ్ల వద్ద హైమాక్స్ లైట్స్ పనులు కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని, అడిగిన వెంటనే లైట్స్ మంజూరు చూపించినందుకు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఓరుగంటి రవీందర్ రావు, ఉపాధ్యక్షులు బొలవేనా శంకర్, కాంగ్రెస్ నాయకులు గుర్రపు సంపత్ రెడ్డి, ఉమ్మడి రవీంద్ర చారి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వాయర్ పై మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటుకు కృషి చేస్తా.

## - ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు

**సూర్య, సెంటినరీకాలనీ**

కమాన్ పూర్ మండలంలోని గుండారం రిజర్వాయర్ ను మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి గణపతి నిమజ్జనం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిఎంలు నరేంద్ర సుధాకరరావు, కొలిపాక నాగేశ్వరరావులు హాజరయ్యారు. సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జనాన్ని ఆయన స్వయంగా గుండారం రిజర్వాయర్ లో చేశారు. గుండారం రిజర్వాయర్ ను మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు



చేయాలని గుండారం గ్రామానికి చెంది న జబ్బర్ ఖాన్ జిఎం దృష్టికి తీసుకెళ్లారు. గతం లో సింగరేణి సిఅండ్ఎండి బలరాం నాయక్ కు సైతం మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటుకు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని జిఎం దృష్టికి తీసుకెళ్లారు. మినీ ట్యాంక్ బండ్గా మార్చేందుకు సిఅండ్ఎండి ద్వారా ఫైల్ రావడం జరిగిందని దాని పరిశీలించడం జరుగు తుందని పేర్కొన్నా రు. అన్ని విధాల గుండారం రిజర్వాయర్ ఏర్పాటుకు తమ శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ట్యాంక్ బండ్ ఏర్పాటు చేస్తే చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకు ఆహ్లాదకరమైన ప్రాంతం గా ఉంటుం దని జబ్బర్ ఖాన్ తెలి పారు. ఈ కార్యక్రమంలో ఏపీఏ జిఎం కొలిపాక నాగేశ్వరరావు, కోల శ్రీనివాస్ గౌడ్, గ్రామ కార్య దర్శి బచ్చల ప్రసాద్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం.

**సూర్య, సెంటినరీకాలనీ**




లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కల్వచర్ల గ్రామంలోని ప్రగతి విద్యాసంస్థల లో పనిచేస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ టీచర్ అంటే కేవలం బోధించే వ్యక్తి కాదు, వారు జ్ఞానం పంచేవారు, విలువలు నేర్పేవారు, సమాజానికి మంచి పౌరులను తయారు చేసే శిల్పులు అని అన్నారు. ఒక గురువు చేతిలో విద్యార్థి భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందని, మనందరం జీవితంలో ఏ స్థాయిలో ఉన్నా, దానికి మూలం మన గురువులు అని అన్నారు. ఈ సన్మానం ఒక గుర్తింపు మాత్రమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి విద్యాసంస్థల కరెస్పాండెంట్, క్లబ్ కార్యదర్శి అబ్బు కేశవ రెడ్డి, క్లబ్ డైరెక్టర్, టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిరియాల రాజి రెడ్డి, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, ప్రగతి స్కూల్ డైరెక్టర్ మిరి యాల నాగరాజకుమారి, లక్ష్మా రెడ్డి, ప్రిన్సిపాల్ గోవర్ధన్ పాల్గొన్నారు

## రైతులు వరి లో ఒబేరాన్ పిచికారి చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్పూర్ మండలం లో గల పెంచికలపేట గ్రామంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు పంట క్షేత్రాలను సందర్శించారు. ఆకునల్లి ఆశించిన వరి పైరు గమనించినట్లయితే ఆకులపై ముదురు గోధుమ నుండి పసుపు రంగులోకి పౌడర్ చల్లిన విధంగా మచ్చలు ఏర్పడతాయి. దీని ఉధృతి అధికంగా ఉన్నప్పుడు ఆకులు పండు వారి పత్రహరితాన్ని కోల్పోయి పైరు పసుపు నుంచి ముదురు గోధుమ రంగులోకి మారుతుందని, ఇట్టి ఆకునల్లి ఆశించిన పైరును గమనించినట్లయితే ఆకుల పై నల్లి పురుగులు చాలా చిన్నవిగా కదులుతూ కనిపిస్తాయని తెలిపారు. దీని నివారణకు గాను రైతు సోదరులు ఒబెరాన్ వంటి మందులను 1 ఎంఎల్ ఒక లీటర్ నీటికి కలుపుకొని పైరుపై పిచికారి చేయాలి. అదేవిధంగా కాండం కుళ్ళు ఆశించిన లక్షణాలు గమనించడం జరిగింది. దీని నివారణకు గాను హెక్సా కొనజల్ 2 ఎంఎల్ ఒక లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూనారం హెడ్ఏఆర్ఎస్ సీనియర్ శాస్త్రవేత్త డా.బి.సతీష్ చంద్ర, అగ్రనమి శాస్త్రవేత్త డా.ఈ.రజినీకాంత్,తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం పెథాలజీ ప్లాంట్ శాస్త్రవేత్త ఎం.రాజేంద్రప్రసాద్, కమాన్పూర్ మండల వ్యవసాయ అధికారి జి. రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## ముందస్తుగా ఘనంగా ఉపాధ్యాయ వేడుకలు

**సూర్య, వీణవంక:**

ప్రభుత్వ జూనియర్ కళాశాల వీణవంక లో గురువారం ముందస్తుగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ కె. రాజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన జయంతి, సేవల గురించి విద్యార్థులకు పలు విషయాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్ తరగతి గదిలో నిర్మాణం జరుగుతుందని, విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి సమయపాలన పాటించాలని, అభివృద్ధి దిశలో పయనించాలని కోరారు. తాను కొవ్వొత్తి లాగా కరిగి విద్యార్థుల జీవితాలలో విజ్ఞానమనే వెలుగు నింపే వారే ఉపాధ్యాయులని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులందరికి విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంథ పాలకుడు ఎన్. రామ్ మోహన్, అధ్యాపకులు సిహెచ్ భాస్కర్, కత్తెరశాల, సుమలత, కల్పన, కరుణ, జైపాల్ రెడ్డి తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## వీణవంకలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వీణవంకలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాల వీణవంకలో డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పే ప్రతి టీచర్ ఉత్తమ ఉపాధ్యాయుడేనని అభివర్ణించారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పడం తమకు దేవుడిచ్చిన వరంగా భావిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నత్య ప్రదర్శనలు, ఉపన్యాసాలు, పాడిన పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోర్కల్ లో ఉచిత వైద్య శిబిరం

**సూర్య, వీణవంక**

కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం వీణవంక మండలం కోర్కల్ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 140 మందికి ఆసుపత్రి వైద్యులు ప్రవీణ్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బిపి, ఈసిజి పరీక్షలు చేపట్టి రోగ నిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ కోర్కల్ గ్రామ ప్రజలకి సూపర్ స్పెషాలిటి వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో 24 గంటలు సూపర్ స్పెషాలిటి సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. రాజు, కొమురయ్య, ఎల్లయ్య గౌడ్, నాసర్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, శ్రీకాంత్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆదివరాహ స్వామిని దర్శించుకున్న పంచాయతీరాజ్ చీఫ్ ఇంజనీర్

**సూర్య, సెంటినరీకాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆది వరాహ స్వామి ని హైదరాబాద్ నుంచి వచ్చిన ఇంజనీరింగ్ ఆఫ్ చీఫ్ పంచాయతీరాజ్ ఎన్.అశోక్ తన కుటుంబసభ్యులతో శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పూర్ణకుంభావి షేకంతో పురోహితులు రామానుజన్ తదితరులు వేదమంత్రాలతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి వద్ద అభిషేకం నిర్వహించి పూజలు నిర్వహించారు. సందర్భంగా ఆయనకు కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్, ఆలయ ఈవో కాంతారెడ్డి ఆయనను శాలువాతో సత్కరించి శ్రీ ఆదివరాహ స్వామి ప్రతిమను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ చక్రవర్తి, ఈఈ గిరీష్ బాబు, జగదీష్, లల్లు, బొజ్జ సతీష్, నల్లెల్లి శంకర్ పటేల్, చింతపండు మధు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణించాలి

### - ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు

**సూర్య, సెంటినరీకాలనీ**



మహిళలు ఆర్థికంగా స్వశక్తితో ఎదగాలి అని ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అన్వర్ అన్నారు. కమాన్ పూర్ లో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అన్వర్ లు మాట్లాడుతూ కమాన్ పూర్ మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు.కమాన్ పూర్ మండల కేంద్రంలో గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్వరాజ్య సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ధనలక్ష్మి, మండల కో-ఆర్డినేటర్ కుమ్మరి సవిత, ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు, మండల తహసీల్దార్ వాసంతి, ఎంపీడీవో లలిత, కాంగ్రెస్ నాయకులు రంగు సత్యనారాయణ, ఇనగంటి రామారావు, కిషన్ రెడ్డి, అంబీర్ శ్రీనివాస్, అబ్దుల్ రఫీక్, లల్లు, నల్లెల్లి శంకర్ పటేల్, మల్యాల మహేష్,నగునూరి నర్సయ్య, ఇనగంటి ప్రభాకర్ రావు, చాట్ల గట్టయ్య, గఫ్ఫార్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు తగిన న్యాయం చేయాలి

**సూర్య, సెంటినరీకాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే కార్మికులకు న్యాయం చేయాలనీ సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) నాయకులు అడ్రియాల గని మేనేజర్ కి వినతి పత్రం అందచేశారు. ఈ సంవత్సరం గాంధీ జయంతి మరియు దసరా రెండు పండుగలు కలిపి ఒకటే రోజు రావడం ...తద్వారా ఒక పి.హెచ్.డి కార్మికులు నష్టపోతున్నారని,సత్వరమే కార్మికులకు ఉపయోగపడే విధంగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గోశిక అశోక్ ఆధ్వర్యంలో జరిగింది. ఫిట్ సెక్రటరీ రెవెల్లి రాజశేఖర్, దస్తగిరి, సెంట్రల్ కమిటీ మెంబర్ మాడ్డీ వీం యయ్య, బ్రాంచ్ కమిటీ మెంబర్ ఉప్పు రమేష్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ హుస్సేన్, షిఫ్ట్ ఇంచార్జ్ కిరణ్, మారుతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా పూర్తి చేయాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పాఠశాలలో ఉపాధ్యాయుల సర్దుబాటు పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిలా విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ పరిధిలో ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు పదోన్నతుల కారణం గా హైస్కూల్ కు వెళ్లిన నేపథ్యంలో ఏర్పడిన ఖాళీలను ఆ మండల, పక్క మండలం పరిధిలో అందుబాటులో ఉన్న ఉపాధ్యాయులచే పారదర్శకంగా సర్దుబాటు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పిఎం షేక్ , ప్లానింగ్ కోఆర్డినేటర్ మల్లేశం గౌడ్, మండల విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నిమజ్జనం ఏర్పాట్ల పై సమావేశం

**సూర్య ఎలిగేడు**

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్య లయం లో గురువారం జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష గారి ఆదేశాల మేరకుడి ఎల్ పి వో వేణు గోపాల్ ఎం పి డి వో భాస్కర్ రావు, తహసీల్దార్ యాకన్నా లు గణపతి నిమజ్జనం ఏర్పాటుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. గణపతి నిమజ్జనం సందర్భంగా లైటింగ్,గజ ఈతగాళ్ళు,బారికేడింగ్ ఏర్పాట్లు,నిమజ్జనం స్థలంలో మార్కింగ్, గణేష్ నిమజ్జనం రాత్రి 10.00 లోపు పూర్తి చేయాలని చర్చించారు. శానిటేషన్ పనులు పూర్తి చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని సంబందించిన అధికారులు,సిబ్బంది కి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ మధుకర్, 12 గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మెడికల్ ఆఫీసర్ నిస్సి క్రిష్టాన, విద్యుత్ ఎ ఈ సంపత్ రెడ్డి,లైన్ లైన్ ఇన్స్పెక్టర్ సూర్య నారాయణ,లైన్ మెన్లు మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు గొప్ప వరం సీఎం సహాయనిధి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- కోనరావుపేట లో సీఎం సహయ నిది చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, కోనరావుపేట**

ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ప్రజలకు గొప్ప వరమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సీఎం సహాయనిధి నుండి మంజూరైనా 32 మంది లబ్ధిదారులకు 10 లక్షల 20 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను గురువారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందన్నారు.వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు.రాష్ట్రం లోని వివిధ ప్రాంతాలలో పలు ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా,ఎల్ఓసి ల



ద్వారా ఇప్పటి వరకు 20 కోట్ల పై చిలుకు చెక్కులను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు.పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వ ఏర్పడిన నాటినుండి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు.

**- పాఠశాల్లో, కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి**

పాఠశాల్లో,కళాశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..కోనరావుపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయలకు 56 లక్షలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కొనరావుపేట 19 లక్షలు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని,ఈ నిధులతో ఆయా కళాశాలల్లో, పాఠశాలలో బిల్డింగ్ మరమ్మతులకు,విద్యుత్, త్రాగునీటి మరమ్మతులు, పారిశుద్ధ్యల అవసరాలకు వినియోగించుకోను న్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో తహశీల్దార్ వరలక్ష్మి,ఎంపిడివో శంకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్, మార్కెట్ డైరెక్టర్లు వెంగలి వెంకన్న, నాగరాజు, అజీం పాషా, నాయకులు అబ్దుల్ రషీద్, వీరవేని తిరుపతి యాదవ్, గణేష్, బుర్ర రవితేజ గౌడ్జ,జగిడి బాపురెడ్డి, అతికం శ్రీనివాస్ గౌడ్, సదానందం, కార్తీక్ గౌడ్, పెంతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పింఛన్ల పై అవగాహన

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



పింఛన్ల పంపిణి లో పారదర్శకంగా చేయాలని, అసలైన లబ్ధిదారులకు పింఛన్లు అందేలా చూడాల్సిన బాధ్యత సంబందిత అధికారుల పై ఉన్నాదని రాష్ట్ర గ్రామీణభివృద్ధి శాఖ పెన్షన్ డైరెక్టర్ గోపాల్ రావు అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, మున్సిపాల్ వార్డు ఆఫీసర్లు, పంచాయితీ సెక్రటరీలు, పోస్టల్ డిపార్ట్మెంట్ బి. పి. యం. లు చేయూత పెన్షన్ సెక్షన్ అధికారులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు వివిధ రకాల చేయుత పింఛన్లు పంపిణి చేయడం జరుగుతుందని, ఇట్టి పింఛన్లు అసలైన లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా, అలాగే పోస్ట్ ఆఫీస్ ద్వారా పంపిణి చెసే ప్రక్రియ కూడా సక్రమంగా పంపిణి అయ్యేలా చూడాలని అన్నారు. అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లత మాట్లాడుతూ జిల్లా లో 2,21847 ల పింఛన్ల పంపిణి జరుగుతుందని, 48 కోట్ల రుపాయలు ప్రతి నెల పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి యం. రఘువరణ్ మాట్లాడుతు పోస్టఫీస్ ద్వారా 26438 పింఛన్లు పంపిణి చేయడం జరుగుతుందని, పింఛన్లు తీసుకునే వారిలో చనిపోయిన వారు ఉంటే వెంటనే గుర్తించి వాటిని తొలగించాలాని అన్నారు. సెర్ప్ అదనపు ప్రాజెక్టు అధికారి పి. సునీత,జిల్లా పెన్షన్ అధికారి నాగేశ్వర్ రావు,జిల్లా సెర్ప్ అధికారులు,ఆయా శాఖల మండల స్థాయి, గ్రామ స్థాయి ఆదికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతను సత్కరించిన ప్రిన్సిపాల్

**సూర్య, జగిత్యాల టౌన్**



హైదరాబాద్‌లోని శిల్ప కళా వేదికలో జరిగిన గురు పూజోత్సవ కార్యక్రమం లో డాక్టర్ నీలి వాసవి కి ప్రభుత్వం అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు వాసవిని ఘనంగా సత్కరించారు. డాక్టర్ వాసవి గత 15 ఏళ్లుగా రసాయనశాస్త్రం సహాయ ఆచార్యురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. నిజామాబాద్ భూగర్భజలాలు, నేలపై ఘన వ్యర్థాలు, లీకేజీ ప్రభావం, సుస్థిరమైన నిర్వహణకు మార్గాలు అనే అంశంలో సిద్ధాంత వ్యాసం సమర్పించి తెలంగాణ విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి పట్టాను పొందారు. ఘన వ్యర్థాల నిర్వహణ, నీటిపై వీటి దుష్ప్రభావాలు అనే శీర్షికపై పుస్తకాన్ని ప్రచురించారు.విద్యార్థుల అభ్యున్నతి లక్ష్యంగా పలు కార్యక్రమాలు చేపట్టారు. ఓవైపు బోధిస్తూనే డిగ్రీ అనంతరం భవిష్యత్తు కార్యాచరణ పై ప్రత్యేక సదస్సులతో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఉత్తమ ఫలితాల సాధనకు కళాశాలలో ప్రత్యేక తరగతులు బోధించారు. విద్యార్థుల్లో అన్ని అంశాలపై ఆసక్తి పెంచేలా పరిశోధనల వైపు ప్రోత్సహించారు. వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లి అక్కడి పరిస్థితులపై అవగాహన కల్పించారు. సుస్థిర పర్యావరణం, ఎన్ఎస్ఎస్ భాగస్వామ్యంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ అవార్డు గ్రహితను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కలువ కుంట రామకృష్ణ, అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ చంద్రయ్య పాల్గొన్నారు.

# ఆక్రమ నిర్మాణాలను కూల్చివేయాలి

**సూర్య, సిరిసిల్ల టౌన్**




రహదారిని ఆక్రమించిన వారిపై పది రోజుల్లో చర్యలు తీసుకోకపోతే సిరిసిల్ల మున్సిపల్‌ని ముట్టడిసామంటూ శనివారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఏఐఎఫ్టియు న్యూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐఎఫ్టియు న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ సోమిశెట్టి దశరథం తెలిపారు. వారు మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణం విద్యానగర్ లోని తాడూరు వెళ్లే దారిని ఆక్రమించిన వారిపై వెంటనే చర్యలు తీసుకుని నడుస్తున్న పనిని నిలిపివేయాలని,రోడ్డు ఆక్రమణపై మున్సిపల్ కమిషనర్‌కి రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్య తీసుకోకపోగా యధావిధిగా నిర్మాణ పనులు కొనసాగిస్తున్నారని ఇట్టి విషయమై గత సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని అయినను ఆక్రమణ దారులలో ఎలాంటి భయం లేకుండా యేదేచ్ఛగా నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటా మని చెప్పిన ప్పటికీ సిరిసిల్లలో ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని రహదారిని ఆక్రమించి కడుతున్న అక్రమ కట్టడంపై పది రోజులలో చర్యలు తీసుకోకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తడుక రాములు,గుజ్జే దేవదాసు,ఆకేన సత్తయ్య, డి.నరసయ్యలు పాల్గొన్నారు.

## ఓసీపీ-2 లో ఓబీ టెండర్లు దక్కించుకున్న సి-5 కంపెనీ

**సూర్య, సెంటినరీ కాలనీ**




ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో ఓబీ పనులను సి-5 కంపెనీ దక్కించుకుంది. జూలై లో టెండర్లు పిలిచారు. 673 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ (మట్టి) తీయడానికి యాజమాన్యం టెండర్లు పిలిచింది. ఓసీపీ-2 ప్రాజెక్ట్ మూత పడుతుంది అనే క్రమంలో జీఎం నరేంద్ర సుధాకరరావు ప్రత్యేక చొరవతో 88 ఎకరాల భూసేకరణ చేశారు. దీంతో ఈ ప్రాజెక్టు కు 10 సంవత్సరాల మహర్దశ పట్టిందని చెప్పవచ్చు. ఈ 88 ఎకరాల భూమిలో 2500 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తో పాటు 130 లక్షల టన్నుల బొగ్గ నిల్వలు ఉన్నాయి. ఇక 3 సంవత్సరాలలో ఈ ఓబీ తీయవలసి ఉంటుంది. ఈ ఓబీ తీస్తే 90 లక్షల టన్నుల బొగ్గ ఉత్పత్తి జరుగుతుంది.

## ఉత్సాహంగా ఎస్.జి.ఎఫ్ మండల స్థాయి క్రీడలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం రెండవ రోజు ఎస్.జి.ఎఫ్ మండల స్థాయి కబడ్డీ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన అండర్ - 14, అండర్ - 17 విభాగాలలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఎస్.జి.ఎఫ్ క్రీడలకు విజేతలను ఎంపిక చేశారు.అండర్ - 14, అండర్ - 17గర్ల్స్ టీడబ్ల్యూఆర్ఎస్ బాలికల పాఠశాల ప్రథమ స్థానం, ఎంజెపి బాలికల పాఠశాల ద్వితీయ స్థానం, అండర్ - 17 బాలుర విభాగంలో ప్రథమ స్థానం జడ్పీఎస్ఎస్ చెల్పూర్, జెడ్పిహెచ్ఎస్ బోర్నపల్లి ద్వితీయ స్థానం పొందింది. ఈ కార్యక్రమంలో ఎస్.జి.ఎఫ్ గౌరవ అధ్యక్షులు, రిటైర్డ్ పిడి సొల్లు సారయ్య, ఎస్.జి.ఎఫ్ కార్యదర్శి చిరుత శ్రీనివాస్, మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలకు విరాళాలు అందించిన మాజీ సర్పంచ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రత్నాపూర్ మాజీ సర్పం చ్, మాజీ ఎంపీటీసీ పల్లె ప్రతిమ పీవీరావు వినాయక మండపాల వద్ద విరాళాల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. యాదవ సంఘం-రూ.1500/-, రామాలయంలో-రూ.1500/-, విశ్వకర్మ వాడ-రూ.1500/-, మెయిన్ రోడ్డు వట్టం శ్రీనివాస్ కిరణం వద్ద - రూ.1500/-, అబ్బ చంద్రయ్య ఇంటిదగ్గర-రూ.1500/-, సింగరవేన రవి ఇంటివద్ద-రూ.1500/-, బెజ్జాల వాడ-రూ.1500/-, ఎస్సీ కాలనీ వాటర్ ట్యాంక్-రూ.1500/-, అంబేద్కర్ భవన్-రూ.1500/-, సంజీవ్ నగర్-రూ.1500/-, నాగేపల్లి ఎక్స్ యూనియన్ బ్యాంక్ పక్కన-రూ.1500/-, నాగేపల్లి ఎక్స్ రోడ్ కాణిపాక విగ్రహం-రూ.1500/-, రాంనగర్ ట్యాంక్-రూ.1500/-, రాంనగర్ చౌరస్తా-రూ.1500/-, రాంనగర్ రాజు చికెన్ ఇంటిదగ్గర-రూ.1500/-, రాంనగర్ టవర్ లైన్ -రూ.1500/-, లద్నాపూర్/లక్ష్మీ నగర్ ప్లాట్లు-రూ.1500/-,సి-2 క్వార్టర్స్ లో-రూ.1500/- ,పన్నూరు యాదవ సంఘము-రూ.1500/-, రత్నాపూర్-(నాగేపల్లి) మార్కండేయ విగ్రహం వద్ద-రూ.1500/-లు అందించారు.

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే సత్యం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం జరగనున్న వినాయక నిమర్జనానికి సంబంధించిన ఏర్పాట్లను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గురువారం పరిశీలించారు.నిమజ్జనం సందర్బంగా ఎటువంటి ప్రమాదాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం 1వ వార్డులో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించారు. అనంతరం మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే పట్టణంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను ఓదార్చి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కళలకు జీవం పోస్తున్న కళాకారులు

**- కోలాటాలు, నాటక ప్రదర్శనలు, భజన సంకీర్తనలు, డోలు వాయిద్యాలు నేటి తరానికి తెలపడేమే కళాకారుల ధ్యేయంగా!**

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రానికి చెందిన మణికంఠ కోలాట బృందం చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక కింగ్స్ యూత్ ఆధ్వర్యంలో కోలాట కళాకారులు ప్రదర్శించిన కోలాట నృత్యాలు నృత్యాలలో ఆలరించిన జానపద గేయాలు చూపర్ లను ఆకట్టుకున్నాయి గణేష్ నవరాత్రి ఉత్సవాలలో గణేష్ మండపాల వద్ద కళాకారులు కాళ్లకు గజ్జలు కట్టి కాలు కాలు కలుపుతూ కోలాటాలతో ఆటలు ఆడుతుంటే ప్రజలు నివ్వరపోయారు. నాటి తరం పల్లె ప్రకృతి అందాలను వర్ణిస్తూ జానపదాలు నృత్యాలు చేస్తుంటే నేటి తరం వాళ్లు ఆశ్చర్యాం వ్యక్తం చేశారు. 1975 వ సంవత్సరంలో సాధు సజ్జన భజన మండలిని మండల కేంద్రానికి చెందిన రాజూరి విఠలయ్య చారి స్థాపించి నాటక ప్రదర్శనలోనూ, భజన సంకీర్తనలలోనూ డోలు వాయిద్యాలలోను, కళాకారులను తయారు చేసి గ్రామానికి వన్నెతెచ్చిన విఠలాచారితో కలలు అంతరించకుండా నేటి వరకు కూడా అనేక



మంది కళాకారులు ఎవరికి నచ్చిన కళ వారు ఎన్నుకొని కళ లకు జీవం పోస్తూ నేటి తరానికి కళలను తెలియపరుస్తున్న కళాకారులను రాష్ట్రము నుండి గ్రామ నాయకుల వరకు అభినందిస్తున్నారని మణికంఠ కళాబృందం అధ్యక్షులు శిరిడి మల్లేశం అన్నారు. శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శనను రాజూరి విట్టలయ్య చారి మొదలు పెట్టగా ఆయన తథానవంతరము రాజూరి జనార్ధన చారి ఆధ్వర్యంలో కళాకారులు నాటక ప్రదర్శనను ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోప్రదర్శిస్తూ అందరి ఆదరాభిమానాలను పొందుతున్నారు. సాధు సజ్జన మండలి ఆధ్వర్యంలో భజన సంకీర్తనల కళాకారులు ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ జిల్లాలలో భజన సంకీర్తనలు ఆలపిస్తుంటే కళాకారులకు ఆయా జిల్లాల నుండి ఎంతోమంది అభిమానులు అభినందనలు తెలుపుతున్నారు. ఆనాటి వీణా వాయిద్యాలలో దిట్ట ఆయన కళాకారులు నేటి తరంలో ప్యాడు వీణ వాయిద్యాలను మోగిం చడంలో దిట్టగా మారారు. ఇట్టి కళాకారులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి ప్రభుత్వాల పరంగా ప్రోత్సాహకాలను అందించినట్లయితే కళ లలో మరింత ప్రావీణ్యం పొంది నేటి తరానికి కళ లను పంచుతూ కళ లకు జీవం పోసే వారవుతారని కళా బృందాల అధ్యక్షులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి విన్నవించుకుంటు న్నారు. ఈ కార్యక్రమాలలో కళాకారుల వివిధ బృందాల నాయకులు మేడిశెట్టి రాజు, దేవుడు మల్లేశం, రాజూరి రాజయ్య, మద్రి లక్ష్మయ్య, కళాబృందాల సహాయక నిర్వాహకులు పులి సత్యం, మద్రి లక్ష్మణ్, వివిధ కళా బృందాల కళాకారులు తదితరులు ఉన్నారు.

## వాణినికేతన్ హైస్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**సూర్య.ఇల్లంతకుంట**



మండల కేంద్రంలోని వాణి నికేతన్ హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదన్నారు. భవిష్యత్తు తరాలను నిర్మించే వారే ఉపాధ్యాయులు అన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యా యులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సంతోష్, రమేష్, రాజు, తిరుపతి, రాజు, సుమ ంగళి, శోభ, రేఖ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, కళ్యాణి, షమీమా, జలజ, శాంత, పద్మ, రేణుక, సునీత, స్వాతి, మౌనిక, రేణుకలతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## రహదారిని ఆక్రమించిన పట్టించుకునే వారు లేరా?

**- రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణ**

**–సమస్యను పరిష్కరించాలని బాధితుల ఆరోపణ**

**సూర్య రామడుగు**



తమ సమస్యను పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి విన్నవిం చినప్పటికీ మండల తాసిల్దార్ రాజేశ్వరి పరిష్కారం చూపడం లేదని బాధితులు వాపోయారు. శనివారం రామడు గు మండలం షానగర్ గ్రామంలో బాధితులు పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పర్లపల్లి పోచయ్య లచ్చయ్య లు పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో గత 40 ఏళ్ల నుండి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నామని అన్నారు. షానగర్ గ్రామంలో మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిలో నుండి తమ వ్యవసాయ భూములకు 30 ఏళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం దారి ఇచ్చిందని అన్నారు. కాగా గత నెల 27న ఇదే గ్రామానికి చెందిన కొంత మంది దళితులు ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిని ట్రాక్టర్లతో దున్ని విత్తనాలు వేశారు. ఇదే క్రమంలో తమ వ్యవసాయ భూములకు వెళ్లకుండా ఇరువైపులా జెసిబి తో కందకం తవ్వించి ముళ్ళ కంచెలు వేసి కనీసం నడిచిపోయే దారి లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్కు గత నెల 29 న వినతి పత్రం ఇచ్చిన నేటికీ మండల తాసిల్దార్ రాజేశ్వరి మాత్రం సమస్యను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. తమను కొంతమంది దళితులు బెదిరిస్తున్నారనిపోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేసిన కనీసం పట్టించు కోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ సమస్య ను పరిష్కరించాలని వేడుకుం టున్నారు.తమను బెదిరింపులకు గురి చేస్తు న్నారని పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆరోపించిన నేపథ్యంలో ఈ విషయంపై స్థానిక ఎస్సై కె రాజును వివరణ కోరగా పర్లపల్లి పోచయ్య ఫిర్యాదు ఇచ్చింది వాస్తవమేనని కానీ విచారణలో ఎవరు బెదిరించలేదని అన్నారు. భూముల తగాదా విషయంలో ఎటువంటి జోక్యం చేసుకోనని విచారణ కోసం తాసిల్దార్ కు నివేదిస్తామని తెలిపారు.

## జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలలో "అల్ఫోర్స్" హర్షవర్ధన్

**సూర్య రామడుగు**



రామడుగు మండలం గోపాల్ రావు పేట అల్ఫోర్స్ పాఠశాలకు చెందిన ఎస్ఎస్సి చదువుతున్న తాటిపర్తి హర్షవర్ధన్ జాతీయ స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి కాంస్య పతకం గెలుచుకున్నాడు. గత జులై నెల 17,18 19 న తమిళ నాడు రాష్ట్రంలోనీ నామకల్ జిల్లాలో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిం చినజాతీయస్థాయి నెట్ బాల్ సీనియర్స్ పోటీలలో ప్రతిభను కనబరిచి మన తెలంగాణ రాష్ట్రానికి కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. ఆల్ఫోర్స్ పాఠశాలల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి హర్షవర్ధన్ ను అభినందిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు మానసి కంగా శారీరకంగా ప్రశాం తత ను నెలకొల్పోతాయని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

## బీడీ కార్మికుల ఉపకార వేతనాల గడువు పొడగింపు

**- బీడీ కార్మికుల ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ జల్లా**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

బీడీ కార్మికుల చదువుతున్న పిల్లలకు కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ప్రోత్సాహక ఉపకార వేతనం తేదీ, ఆగస్టు 31 వరకు గడువు ముగిసిన, సెప్టెంబర్ 15 వరకు గడువును పొడిగించారని జగిత్యాల బీడీ కార్మికుల ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ జల్లా శనివారం విలేకరులకు వెల్లడించారు.ఈ అవకాశాన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు, ప్రభుత్వ పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు స్కూలు యజమాన్యాలు అందరి పిల్లలతో బీడీ స్కాలర్షిప్ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు ఈ నెల 15వ తేదీ సెప్టెంబర్ 2025 చివరి తేదీగా పొడిగించినట్లు తెలియచేసి దరఖాస్తు చేసుకున్నట్లు అవగాహన కల్పించాలని సూచించారు. బీడీ కార్మికుల పిల్లలు దరఖాస్తు విద్యార్థి పాస్ మార్క్స్ మెమో, మార్కుల పట్టిక, ఆధార్ కార్డు. బ్యాంకు పాస్ బుక్, స్టూడెంట్ తండ్రి, ఆదాయ సర్టిఫికెట్ (ఇటీవల జారీ అయినది),తల్లి బీడీ కంపెనీ గుర్తింపు కార్డు, పిఎఫ్ కార్డు సమకూర్చ సిఎస్సి సెంటర్లలో ఆన్లైన్లో ద్వారా దరఖాస్తు చేసుకోవాలని స్కూలు నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ లో స్కూల్ పేరు కనబడక ఉన్నట్లయితే వారు సిఎస్సి సెంటర్ ద్వారా లేక ఈ నెంబర్ కు వివరాలు స్కూలు వివరాలు తెలియజేసిన ఎన్ఎస్పి పోర్టల్ లో స్కూల్ కనబడే లాగా ఆన్లైన్లో దరఖాస్తు త్వరగా చేసుకొనే లాగా సహకరించాలని డాక్టర్ శ్రీకాంత్ జిల్లా సూచించారు.

## సైబర్ నేరాల నివారణపై అవగాహన కలిగి ఉండాలి

**-ఎస్ఐ తిరుపతి**

**సూర్య, వీణవంక**

సైబర్ నేరాల నివారణపై యువత అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు సైబర్ నేరాలు నివారణ, సైబర్ భద్రత అవగాహన పై ప్రజలకు సైబర్ భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న కొద్ది సైబర్ నేరాలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని యువతకు వివరించారు. యువత ఎక్కువగా సోషల్ మీడియా, ఆన్ లైన్ గేమ్స్, బ్యాంకింగ్ యాప్ లు, డిజిటల్ లావాదేవీలను వినియోగిస్తున్నందున వారిని టార్గెట్ చేస్తూ నేరస్తులు కొత్త కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్క యువత సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్ లైన్ నెంబర్ లేదా www.cybercrime.gov.in వెబ్ సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. తక్షణం సమాచారం ఇవ్వడం వలన బాధితులు తమ డబ్బు తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. సైబర్ సేఫ్టీ విషయంలో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని, సూచనలను గమనించి ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, యువత పాల్గొన్నారు.

## మూసాయిదా ఓటర్ జాబితా ప్రదర్శించిన ఎంపిడివో

**సూర్య గంగాధర**

గంగాధర మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీ దమ్మని రాము ఆధ్వర్యంలో ఎంపీటీసీ జెడ్పిటిసి ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శిం చినట్లు తెలిపారు. ఎంపిడివో మండల కార్యాలయంలో ప్రదర్శించినట్లు పేర్కొన్నారు.

## వియత్నాంలో జరిగే ఎస్బిఐ లైఫ్ అంతర్జాతీయ సదస్సుకు ఎంపికైన సీనియర్ టెర్రటరీ మేనేజర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా బుగ్గరాం మండలం వెల్గొం డ గ్రామానికి చెందిన పల్లికొండ రాజేందర్ ఇన్సూరెన్స్ రంగంలో విశేషమైన సేవలు అందిస్తూ, ప్రజలకు భీమా ప్రాధాన్యతపై అవగాహన కల్పిం చడంలో కీలక పాత్ర పోషించినందుకు గాను ఈ నెల 8 నుంచి 12 వరకు వియత్నాం దేశంలో జరగనున్న ఎస్బిఐ లైఫ్ అంతర్జాతీయ సదస్సుకు ఎంపికయ్యారు.ఈ విషయాన్ని ప్రకటించిన డిప్యూటీ రీజినల్ మేనేజర్ శ్రీనివాసులు రెడ్డి జగిత్యాల డివిజనల్ మేనేజర్ మూల అనిల్ మాట్లాడు తూ ఇన్సూరెన్స్ రంగంలో ప్రజలకు సేవ చేస్తూ, భీమా ప్రాముఖ్య తను విస్తృతంగా చాటి చెప్పినందుకు రాజేందర్ కు ఈ అవకాశం రావడం సంతోషకరం అని అన్నారు.ఈ సందర్భంగా ఎంపిక పత్రం, ఫ్లైట్ టికెట్ వీసా కాపీని పల్లికొండ రాజేందర్ కు అందజేశారు.

## వినాయక భక్త కమిటీ అధ్యక్షునిగా ముస్కు తిరుపతి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోగల ఊషన్నపల్లి ఆంజనేయస్వామి టెంపుల్ వద్ద ఏర్పాటు చేస్తున్న వినాయక నూతన కమిటీ అధ్యక్షులుగా ముస్కు తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన వారిలో అధ్యక్షులుగా ముస్కు తిరుపతి, ఉపాధ్యక్షులుగా ఆవుల తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా మేడిద మల్లారెడ్డి, సహాయ కార్యదర్శి గా ముస్కు బుచ్చయ్య, కోశాధికారి గా ఎరుకల శ్రీరాములు, ప్రచార కార్యదర్శి గా ముస్కు తిరుపతి, ముఖ్య సలహాదారులుగా కొనుకటి మల్లారెడ్డి, అను ముల రాజిరెడ్డి,మేడిద రామన్న, గోనె సంజీవులు, అనుముల సంజీవులు, బాడీ సభ్యులు ముస్కు దేవయ్య మల్లారెడ్డి, అనుముల ట్రాక్టర్ రాజిరెడ్డి, ఆవుల రాజు, మేడిద లింగారెడ్డి, కూస ఎర్రయ్య, ముస్కు తిరుపతి,లు ఎన్నికైన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా ఎన్నికలకు సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటర్ల జాబితా ముసాయిదా నోటీస్ బోర్డుపై ప్రదర్శించారు

**సూర్య బోయినపల్లి..**



స్థానిక సంస్థలు 2 వ సాధారణ ఎంపీ టీసీ,జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ షెడ్యూల్ లో భాగంగా శనివారం ఎంపీడీవో బి జయశీల మండల పరిధిలో 11 ఎంపీటీసీ ల ఓటర్ల జాబితాలో చేర్పులు తొలగింపు ల ముసాయిదా ప్రతిని నోటీస్ బోర్డుపై ప్రదర్శించారు. వీటిలో ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో తేదీ 08.09.2025 వరకు స్వీకరించబ డును.అదే రోజున మండల స్థాయి రాజకీయ పార్టీ నాయకులతో సమావేశాము నిర్వహించబడును. తేదీ 09 09. 2025 రోజు అభ్యంత రాలను పరిశీలిస్తారు తుది జాబితాను తేదీ 10.09.2025 రోజున నోటీసు బోర్డుపై ప్రచురిస్తామన్నారు. ఎంపీఓ శ్రీధర్ ,జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ,సిబ్బంది ఉన్నారు.

# ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నిమజ్జనానికి ముస్తాబయిన గణేశులు..!

## - గణేశుల శోభాయాత్రకు భారీ బందో వస్తు నిర్వహిస్తున్న పోలీసులు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో గణేష్ నవరాత్రులు ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు శనివారం రాత్రి తో గణేష్ లను అలంకరించి శోభాయాత్ర నిర్వహించడానికి ముస్తాబు చేస్తున్నారు, ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఆయా వాడలలో ని పెద్ద మజీద్, బిందర్, సాతల్లి బేస్, కళ్యాణి బేస్, మార్కండేయ మందిర్, శివాజీ చౌక్, గాంధీ చౌక్, ముత్యాల పోచమ్మ ఆలయం , గాంధీనగర్ , లొద్ద గల్లి, టీచర్స్ కాలనీ, అంబేద్కర్ చౌక్ , స్థానిక వైశ్య భవన్ , జై ముదిరాజ్, స్థానిక హనుమాన్ టెంపుల్ కలాల్ గల్లి, ఎర్రమన్ను కుచ్చ , తదితర వాడలలో నుండి వివిధ రకాలైన భంగిమల్లో ఉన్న గణేశులను ప్రత్యేకంగా అలంకరిస్తున్నారు, బ్యాండ్ మేళాలతో, వివిధ రకాలైన డప్పు వాయిద్యాలతో,మ కోలల బృందాలతో, భజన బృందాలు,తో తదితర గణేష్ మండలిలవారు సిద్ధం చేసుకుంటున్నారు శనివారం సాయంత్రం అన్నదాన కార్యక్రమాలు జరిగాయి ఆయా గణేష్ల వద్ద, అనంతరం గణేష్ శోభాయాత్రకు ఆయా వాహనాలను ముస్తాబు చేయడానికి యువకులు సిద్ధం చేస్తున్నారు శనివారం రాత్రి గణేష్ శోభాయాత్ర జరుగు తుందని గణేష్ నిమజ్జన కార్యక్రమానికి చుట్టుపక్కల పల్లెల నుంచి జనాలు కదిలి రావడం పట్టణ కేంద్రానికి మరింత శోభని స్తున్నారు ఆయా మండపాల వద్ద సందడే సందడి నెలకొంది భారీ గణపతులను ఎలా తీసుకెళ్తారోనని చుట్టుపక్కల గ్రామాల నుండి జనాలు చూడడానికి వస్తున్నారు ఆయా గణపతి మండపాల వద్ద లడ్డు వేలం పాటలు జరుగు తున్నాయి వైశ్య భవన్ లోని గణపతిని గుర్రాల బండిలో లైటింగ్ తో అలంకరించి స్థానిక పెద్ద మసీదు వద్ద మహిళలు యువతులు కాషాయ వస్త్రాలు ధరించి తలపై తలపాగా పెట్టి కోలలు వేస్తూ పాటలు పాడడం అందరినీ ఆకట్టుకోవడం జరుగుతున్నాయి గణేష్ నవరాత్రుల శోభాయాత్ర కు డి.ఎస్.పి సుంకర శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ దొరవారి రాజారెడ్డి పర్యవేక్షణలో, సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ గట్టి పోలీసు బందో వస్తూ నిర్వహిస్తున్నారు..



## తెలంగాణ ఉద్యమకారుడి కుటుంబానికి చేయూత

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు పాలకాని కనకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు అండగా నిలిచారు.కనకయ్య దశదినకర్మలో పాల్గొని ఘనంగా నివాళులర్పించి, అనంతరం వారి కుటుంబానికి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో 6500 రూపాయల ఆర్థిక సహాయం అందించి భవిష్యత్తులో అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కనకయ్య తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతో కష్టపడ్డాని, తన జీవితాన్ని త్యాగం చేసి ఉద్యమంలో ముందుండి పోరాడారని కొనియాడారు. పేద కుటుంబానికి చెందిన కనకయ్య ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం రావాలని ఈ ప్రాంతంలో పోరాటం చేశారని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా తెలంగాణ ఉద్యమకారులకు తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు త్వరగా న్యాయం చేస్తే బాగుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు తో మాట్లాడి కనకయ్య కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఆదుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## విద్యార్థులకు"ఉపాధ్యాయులే" "మార్గదర్శకులు"

### - "సరస్వతి" పాఠశాల కరస్పాండెంట్ "ఉప్పుల శ్రీనివాస్"

**సూర్య రామడుగు**



విద్యార్థులకు ఉపాధ్యాయులే తొలి మార్గదర్శకులని సరస్వ తి పాఠశాల కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ అన్నారు. రామడుగు మండలం వెలిచాల సరస్వతి హైస్కూల్ లో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి గురువు జాతి గౌరవాన్ని లోకానికి చాటి చెప్పిన మేధావి రాధా కృష్ణన్ అని అన్నారు. రాధాకృష్ణన్ జయంతిని ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యా ర్థులు తమ గురువులను శాలువా, మెమొంటోతో సత్కరించారు.ఈ కార్యక్ర మంలో స్కూల్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటి నుండి గెంటేసిన తల్లికి తిరిగి ఆశ్రయం

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల అర్బన్ మండలం దరూర్ గ్రామానికి చెందిన ఆనెగాళ్ల కిష్ట మ్మ (75) అనే వృద్ధురాలిని ఆమె కొడుకు తిరుపతి, కోడలు పద్మలు 15 రోజుల కింద ఇంటి నుంచి గెంటివేయగా భిక్షాటనతో జీవి స్తున్నానని జిల్లా సంక్షేమ అధికారికి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు సఖీ కేంద్రంలో ఆశ్రయం కల్పించగా శనివారం ఆర్డీవో మధుసూదన్ ఆదేశాల మేరకు ఆమె కొడుకు,కోడలుకు ఏ.ఓ.వరం దన్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ లు కౌన్సిలి ంగ్ ఇచ్చారు.కౌన్సిలింగ్ లో ఆ తల్లి తన పేరు మీద ఉన్న ఇళ్ళును ఆమె కోడలు మాయ మాటలు చెప్పి తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకొని నన్ను పోషించక ఇంటి నుంచి గెంటివేయగా బిక్షాటనతో జగిత్యాల పట్టణ రామా లయం ప్రాంతంలో జీవిస్తున్నట్లు రోదిస్తూ చెప్పింది. ఆ కొడుకు,కోడలు కు వయోవృద్ధులను నిరాదరిస్తే 6 నెలల జైలు శిక్షతో పాటు జరిమాన విది స్తారని,జిల్లా కలెక్టర్ కోడలు పేరిట మార్పిడి చేయించుకున్న ఇల్లును తిరిగి అత్త పేరిట పట్టా జారీ చేస్తారని ఏ ఓ.వరందన్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కౌన్సెలింగ్ తో స్పందించగా తిరిగి వారు ఆ తల్లిని ఆమె ఇంటిలోకి చేర్చి,కొడుకుకోడలుకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో సఖీ కేంద్రం అడ్మినిస్ట్రేటర్ లావణ్య, ఎఫ్.ఆర్.ఓ. కొండయ్యలు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ బిల్లులు చెల్లించాలి

### - ముస్తఫా నగర్ లో నిరసన తెలుపుతున్న ఉపాధి కూలీలు

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామంలో పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ బిల్లులు వెంటనే చెల్లించాలని ఉపాధి హామీ కూలీలు శనివారం నిరసన చేపట్టా రు. నాలుగు నెలల నుంచికూలి పని చేసిన డబ్బులు రాకపోవడంతో మేము ఎలా బతికెదంటూ ఆవేదనకు గురయ్యారు. ఒక్కొక్కరికి దాదాపు రూ. 15వేల వరకు రావాల్సి ఉందని వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు బండ రమేష్, శివంది మల్లయ్య శివంది స్వామి రాపల్లి మల్లవ్వ శేరిపల్లి ఎల్లవ్వ శివంది పద్మ శేరిపల్లి బాలరాజువ్వ శివంది రాజవ్వ శివంగి స్వామి శేరిపల్లి కవిత తదితర కూలీలు ఉన్నారు.

## మూసాయిదా ఓటర్ జాబితా ప్రదర్శించిన ఎంపిడివో

**సూర్య గంగాధర**

గంగాధర మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీ దమ్మని రాము ఆధ్వర్యంలో ఎంపీటీసీ జెడ్పీటిసి ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శిం చినట్లు తెలిపారు. ఎంపిడివో మండల కార్యాలయంలో ప్రదర్శించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి గౌరీ రమేష్ సూపరింటెండెంట్ జీవన్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి జూనియర్ అసిస్టెంట్ కిరణ్ టైపిస్ట్ సంతోష్ పంచాయతీ కార్యదర్శులు శ్రవణ్ కుమార్ సాయిలు జిల్లెల్ల లచ్చయ్య, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలు తీర్చడం కోసమే...మెగా లోక్ అదాలత్

**సూర్య కామరెడ్డి టౌన్**



జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలో ఈనెల 13/9/25 రోజున డా. సూర సుమలత గారు, ఇన్చార్జి కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికా రం, కామారెడ్డి ఆధ్వర్యంలో, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ డా. Ch VRR వరప్రసాద్ గారి ఆదేశాల మేరకు, కేసుల పరిష్కారం కోసం, జిల్లా బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో, రూ.50,000/- లోపు, రూ.1,00,000/- లోపు ఉన్న డిఫాల్టు ఖాతాలను లోకఅదాలత్‌లో పరిష్కరించడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అంతేకాక, వీధి వ్యాపారులకు అందజేయబడిన ప్రధాన మంత్రి స్వనిధి రుణాలు సకాలంలో పరిష్కరించకపోతే వారి సిబిల్ స్కోర్ పై ప్రతికూల ప్రభావం పడుతుందని, కాబట్టి వాటి విషయంలో కూడా లోకఅదాలత్ ద్వారా సానుకూల పరిష్కారం కావాలని బ్యాంకు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.ఈ సమావేశంలో ఎస్‌బీఐ ప్రాంతీయ మేనేజర్ శ్రీ ఎం. నరేష్ గారు, ఆర్‌బీఓ కామారెడ్డి ప్రాంతీయ మేనేజర్ శ్రీ ఏ. ప్రవీణ్ కుమార్ గారు, మరియు ఇతర బ్యాంకు మేనేజర్లు, అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డా. సూరా సుమలత గారు, రాబోయే జాతీయ లోకఅదాలత్ (13.09.2025) ను ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని, పెండింగ్‌లో ఉన్న కేసులను పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకొని లాభపడాలని విజ్ఞప్తి చేశారు.

## పంట పొలాల్లో పెట్టిన ఇసుక మేటల ఫీల్డ్ మెజర్మెంట్

**సూర్య,లింగంపేట్**



పంట పొలాల్లో పెట్టిన ఇసుక మేటల ఫీల్డ్ మెజర్మెంట్ తీయడం జరుగుతుందని ఎంపీడీవో నరేష్ తెలిపారు.శనివారం లింగంపేట్ మండలంలోని ఎల్లమ్మ తండాను సందర్శించి మొన్న కురిసిన భారీ వర్షాల కారణంగా పంట చేనులో ఇసుక మేటలు,మొరం వచ్చి చేరిందన్నారు.జిల్లా కలెక్టర్,ఆదేశాను సారం పంట చేనులో ఏర్పడినటువంటి ఇసుక మేటలను ఫీల్డ్ మెజర్మెంట్ తీసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అనిల్ కుమార్,ఏపీఓ నరేందర్,ఈసీ ముస్తాల పెద్ది రాజు, టెక్నికల్ అసిస్టెంట్లు అమరేందర్ రెడ్డి,గణేష్, ప్రసాద్,వినోద్,ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు సాయన్న రైతులు ఉన్నారు.

## గణపతుల నిమజ్జనం కోసం ఏర్పాట్లు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలో శనివారం గణపతుల నిమజ్జనం కోసం తహసిల్దార్ సురేష్ ఏర్పాట్లు పరిశీలించారు.మొన్న కురిసిన వర్షాల వల్ల మండల కేంద్రంలోని పెద్దవాగు గుర్రం మడుగు ప్రాంతంలో రోడ్డు సక్రమంగా లేకపోవడం వలన చదును చేయించి,గణపతుల నిమజ్జన కోసం ఏర్పాట్లు చేసిన పంచాయతీ సిబ్బంది పనితీరును ఆయన పర్యవేక్షించారు.వీరి వెంట ఎంపీఓ మలహరి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్, ఈవో శ్రావణ్ కుమార్,రెవెన్యూ,పంచాయతీ సిబ్బంది,ఉన్నారు.

## గణేష్ కమిటీ అధ్యక్షునిగా నోముల కిరణ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ పంచాయతీ పరిధిలోగల ఊషన్నపల్లి యాదవ్ నగర్ చిన్ని బాలల భక్త బృందం గణేష్ కమిటీ అధ్యక్షునిగా నోముల కిరణ్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ ఎన్నికల్లోఅధ్యక్షులుగా నోముల కిరణ్, ఉపాధ్యక్షులుగా జాల్ల రాజకుమార్ ,ప్రధాన కార్యదర్శిగా గొడుగు పెద్ద రాజ్ కుమార్, సహాయ కార్యదర్శిగా కొమ్ము రమేష్, కోశాధికారిగా పెంట మల్లేష్, సభ్యులుగా పైడిపల్లి సతీష్, పసుపునూటి నరేష్, మేడి సురేష్ ,కొమ్ము రవి, గొడుగు పెద్ద సదయ్య, ధర్మల సంపత్ లు ఎన్నికైన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.